WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, మార్చి 17, 2025 | సంపుటి - 21 | సంచిక 180 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భూమిపైకి రానున్న సునీతా విలియమ్స్

*ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమైన క్రూ-10 మిషన్*



అంతరిక్షకేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమి మీదకు వచ్చేందుకు మార్గం

## ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

- డొక్కా చిరుస్తా , తొక్కి పడేస్తా , అంతు చూస్తా అంటూ కొత్త బాషకు తెర లేపారు
- బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై పార్టీలో చర్చిస్తాం
- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై కేంద్ర మంత్రి , తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. 2



## నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం

### 50 మందికిపైగా సజీవదహనం

నైట్ క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. 50 మందికిపైగా సజీవదహనమయ్యారు. వంద మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది యువతేనని అధికారులు తెలిపారు.



దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి నిలబెడతా: సీఎం రేవంత్ రెడ్డి



# అభివృద్ధి మా అభిమతం

### పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ. జయశంకర్ • తాగుబోతు జాతిపిత ఎలా అవుతారు

- పాపాలపుట్ట మాదిరి అప్పులపాలు చేశారు
- సంపద పెంచుతాం.. పేదలకు పంచుతాం
- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

*పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధిలో వెనకడుగు వేసేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో రూ.800 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.* 2

**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్) :**

అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. వరంగల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఓరుగల్లుకు ఒక చరిత్ర ఉందని, అలాగే ఎందరో మహనీయుల పోరాటాల గడ్డ ఓరుగల్లు అని కొనియాడారు. హైదరాబాదుకు దీటుగా రెండో నగరంగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ. 6500 కోట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కేటాయించామని స్పష్టం చేశారు. ఈ మారుమూల ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి ఇచ్చిన హామీ ప్రకారం రూ. 800 కోట్లను పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రభుత్వానికి



## రేవంత్ రెడ్డి.. నీకు ఇదేం అలవాటు

- ప్రతిపక్ష నేతల బట్టలు ఊడదీసే ఫాంటసీ ఏంటో అర్థం కావడం లేదు
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతిపక్ష నేతల బట్టలు ఊడదీసే ఫాంటసీ ఏంటో అర్థం కావడం లేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఏం చూడాలని అలా మాట్లాడుతున్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. చట్ట సభల్లో ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా అంటూ మండిపడ్డారు.

వివరాలు 2లో..

## కేసీఆర్‌పై కోపంతో రైతులకు అన్యాయం చేయద్దు

### రూ. 50 కోట్లకు పదవి కొనుక్కున్నవ్

రేవంత్‌ను దించే దాకా.. కేసీఆర్‌ను సీఎం చేసే దాకా.. పోటీ పడి పని చేస్తాం

- మాకు కుమ్ములాటలు లేవు... రైతుబంధు వేసే దాకా వెంట పడుతాం
- కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషి ముఖ్యమంత్రి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

*ఈ రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్ రెడ్డిని దించేదాకా.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేదాకా నేను, కేటీఆర్ పోటీ పడి పని చేస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చి చెప్పారు. మా మధ్య ఎలాంటి కుమ్ములాటలు లేవు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.*



వివరాలు 2లో..

**హైదరాబాద్, (నినాదం):** ప్రతిపక్ష పదవి కోసం నేను కేటీఆర్ కొట్లాడుతున్నామట. మేం ఉద్యమకారులం. కేసీఆర్ ఆదేశాలతోని మంత్రి పదవికి రాజీనామా చేశాను. రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ గల కార్యకర్తలం మేమిద్దరం. నీకు అలవాటు.. కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక్కొక్కరిని తొక్కుకుంటూ, సీనియర్ల మీద సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి.. రూ. 50 కోట్లకు పదవి కొనుక్కున్నవ్. ఈ విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిందే అని హరీశ్‌రావు

## మాటలు జాగ్రత్త హరీష్..!

రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తాం జాగ్రత్త : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, (నినాదం):** హరీష్ రావు పూర్తిగా మతి భ్రమించి మాట్లాడుతున్నారని, మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని మాజీమంత్రి హరీష్ రావును ఉద్దేశించి ప్రభుత్వ



2లో..

## తెలంగాణ హిస్టరీ ఫ్యూచర్ కేసీఆరే

రేవంత్ రెడ్డి మీరు ఏ రకంగానూ సరితూగరు : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



*రైతుబంధు ఇవ్వను కానీ రఫ్‌గా మాట్లాడుతా, రుణమాఫీ చెయ్యను కానీ బాగా రుబాబుగా మాట్లాడతా.. సాగునీరు ఇవ్వను కానీ సోది ముచ్చట్లు అన్నీ చెబుతా, ఉద్యోగాలు ఇవ్వను కానీ ఉట్టి మాటలు చెబుతా.. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వను.. కానీ తుఫేల్ మాటలు చెబుతాను అని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు.*

2లో..



## మండుతున్న ఎండలు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ

Muthoot Finance

గోల్డ్ లోన్

మీ కొత్త ప్రారంభంలో ఒక నమ్మకమైన భాగస్వామి

మీ బంగారు రుణాన్ని ముత్తూట్ ఫైనాన్స్‌కు బదిలీ చేసి సాటిలేని ప్రయోజనాలను పొందండి

సౌకర్యవంతమైన పార్ట్ పేమెంట్ మరియు పాక్షిక విడుదల | కాంప్లిమెంటరీ గోల్డ్ ఇన్సూరెన్స్ కవరేజ్ | జీరో ప్రాసెసింగ్ ఫీజులు మరియు అప్రైజల్ ఛార్జీలు | ఇబ్బంది లేని మరియు అతి తక్కువ డాక్యుమెంటేషన్ | ప్రతి లావాదేవీపై మిల్లీగ్రామ్ గోల్డ్ రివార్డులను పొందండి

1800 202 1212

గరిష్ఠ మొత్తం, తక్కువ వడ్డీ రేటు!



A Muthoot M George Enterprise

## అమెరికాను వణికించిన భీకర తుపాను

### 34 మంది మృతి



వివరాలు 2లో..

**అమెరికా:** అగ్రరాజ్యం అమెరికాను భీకర తుపాను వణికించింది. పెద్దఎత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. బలమైన గాలుల కారణంగా అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ తుపాను ధాటికి అమెరికా వ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. మిస్సోరీ లోని బేకర్స్ ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో

## ఊపిరి పోసుకున్న అమరావతి

కూటమి ప్రభుత్వంతో అమరావతి అభివృద్ధి పరుగు పెడుతోంది. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర రాజధాని ఊపిరి పీల్చుకుంటోంది. ప్రతిష్టాత్మక హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కబోతోంది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. 5



## జనసేన పార్టీ కాదు.. ఆంధ్ర మత సేనా పార్టీ

ఏపీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల

## ఏపీలో నేటి నుంచి టెన్త్ పరీక్షలు

*ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు*



వివరాలు 2లో..

## భూమిపైకి రానున్న సునీతా విలియమ్స్

**నాసా-స్పేస్:** సుగమమైంది. నాసా-స్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ-10 మిషన్ ఐఎస్ఎ తో విజయవంతంగా అనుసంధానమైంది. ఉదయం 9:40 గంటలకు ఈ ప్రక్రియ జరిగినట్లు నాసా వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది. నాసా-స్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ-10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ నిగింలోకి దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు అమెరికాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ డ్రాగన్ క్యాప్సుల్‌ను విజయవంతంగా అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. ఈ ప్రయోగంద్వారా నలుగురు వ్యోమగాములు మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఈ నలుగురు వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్థానంలో పనిచేయనున్నారు. కాగా, సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ దాదాపు తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్‌లు సంయుక్తంగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. ఇందులో భాగంగా ఫాల్కన్-9 రాకెట్‌ను మూడురోజుల క్రితం ప్రయోగించాలనుకున్నప్పటికీ.. గ్రౌండ్ సపోర్ట్ క్లాంప్ ఆర్మ్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో చివరి నిమిషయంలో రద్దు చేశారు. ఇక శనివారం రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

## అమెరికాను వణికించిన భీకర తుపాను

కారణంగా 12 మంది మృతిచెందినట్లు స్టేట్ హైవే పెట్రోల్ అధికారులు తెలిపారు. ఆర్కాన్సాస్ రాష్ట్రంలోని ఇండిపెండెన్స్ కౌంటీలో ముగ్గురు మృత్యువాతపడ్డారు. ఎనిమిది కౌంటీల్లో 50 మందికిపైగా గాయపడినట్లు ఆర్కాన్సాస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 కౌంటీల్లో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. అనేక ఇళ్లు ధ్వంసమైనట్లు తెలిపారు. విద్యుత్ లైన్లు, చెట్లు కూలిపోయాయని ఆర్కాన్సాస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ సేఫ్టీ ఒక ప్రకటనలో తెలిపింది. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో తాను మాట్లాడానని, ప్రజల రక్షణకు చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. టెక్సాస్ పాన్‌హ్యాండిల్‌లోని అమరిల్లో కౌంటీలో దుమ్ము తుపాను కారణంగా జరిగిన కారు ప్రమాదాల్లో ఏడుగురు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఇక మిసిసిపీలో ఆరుగురు మృతి చెందారు. అమెరికా వ్యాప్తంగా బలమైన గాలుల ప్రభావం వల్ల అనేక ప్రాంతాల్లో మరణాలు సంభవించాయి. అంతేకాకుండా 100కి పైగా అడవుల్లో మంటలు చెలరేగినట్లు సమాచారం. శనివారం సంభవించిన టోర్నడోల కారణంగా తూర్పు లూసియానా, మిస్సిస్సిప్పి, అలబామా, పశ్చిమ జార్జియా, ఫ్లోరిడా పాన్‌హ్యాండిల్ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని, అందులో కొన్ని ప్రమాదకర స్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలు జారీ చేసింది. టెక్సాస్, కాన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

ఆదివారం ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. శాసన సభ సమావేశాలు అత్యంత హుందాగా జరగాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పుణ్యమా అంటూ భాషా మారిందని విమర్శించారు. దాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తూ డొక్కా చిరుస్తా , తొక్కి పడేస్తా , అంతు చూస్తా అంటూ కొత్త బాషాకు తెర లేపారని కిషన్‌రెడ్డి సెటైర్లు గుప్పించారు. గతంలో అసెంబ్లీ సమావేశాలు 60 రోజులు జరిగేవని...ఇప్పుడు 20 రోజులు జరిగే పరిస్థితి లేదని కిషన్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై రేవంత్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై పార్టీలో చర్చిస్తామని అన్నారు. గత కొద్దీ రోజులుగా తాను కూడా రాజాసింగ్ వ్యాఖ్యలను గమనిస్తున్నానని.. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డీ లిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కొన్ని పార్టీలు పనికి మాలిన ప్రచారం చేయడం తప్ప ఏం లేదని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

## నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం

స్కోప్జే: ఆగ్నేయ ఐరోపా దేశమైన నార్త్ మాసిడోనియాలో ఈ సంఘటన జరిగింది. రాజధాని స్కోప్జేకు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న కోకానిలోని పల్స్ నైట్‌క్లబ్‌లో ఆదివారం రాత్రి మ్యూజిక్ కన్సర్ట్ జరిగింది. ఆ దేశంలోని ప్రసిద్ధ హిప్-హాప్ జంట డీఎన్‌కే నిర్వహించిన సంగీత కచేరికి 1500 మందికిపైగా హాజరయ్యారు. కాగా, అర్ధరాత్రి వేళ ఆ నైట్ క్లబ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ప్రేక్షకుల్లో ఎవరో బాణసంచా కాల్చారు. చెలరేగిన మంటలు బిల్డింగ్ అంతటా వ్యాపించాయి. దీంతో జనం భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మంటల్లో కాలి కొందరు, తొక్కిసలాటలో మరికొందరు మరణించారు. 51 మంది మరణించగా మరో వంద మంది గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హాస్పిటల్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఉత్తర మాసిడోనియా ప్రధాన మంత్రి హ్రిస్టిజన్ మికోస్కీ ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. చాలా కష్టమైన, విచారకరమైన రోజని అన్నారు. 'చాలా మంది యువకుల ప్రాణ నష్టం పూడ్చలేనిది. బాధిత కుటుంబాలు, ప్రియమైనవారు, స్నేహితుల బాధ వెలకట్టలేనిది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, నైట్ క్లబ్‌లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## మండుతున్న ఎండలు..

అధికారులు చెప్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. కాగా.. వచ్చే పది రోజుల్లో తెలంగాణలో కాస్త భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడబోతున్నట్టు తెలంగాణ వాతావరణ నిపుణలు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ వెదర్‌మెన్ కీలక అప్డేట్ ఇచ్చాడు. మార్చి 19 వరకు వేడిగాలులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అయితే.. మార్చి 20 నుంచి 24 తేదీల్లో మాత్రం రాష్ట్రంలో అకాల వర్షాలు కురిస్తాయని హెచ్చరించాడు. అవి కూడా బలమైన ఉరుములతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని స్పష్టం చేశాడు. ఈ వాతావరణం ఎప్పటికప్పుడు మారుతుందని కూడా పేర్కొన్నారు. అయితే మార్చి 20 తర్వాత మాత్రం రైతులు కాస్త జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ వెదర్ మెన్ సూచించాడు.



## కేసీఆర్‌పై కోపంతో రైతులకు అన్యాయం చేయొద్దు

గుర్తు చేశారు. అడ్డదారిన, దొడ్డిదారిన పదవులను కొనుక్కోవడం నీకు అలవాటు రేవంత్ రెడ్డి. మాకు అలవాటు లేదు. మేమిద్దరం పోటీ పడుతాం.. శనిలా ఈ రాష్ట్రానికి పట్టిన నీ పీడను తొలగించడానికి, నిన్ను దించడానికి పోటీ పడుతాం. పదవుల కోసం పోటీ పడం. ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసం, న్యాయం చేయడం కోసం, నీవు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదానికి పోటీ పడుతాం. నీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం కింద 2500 ఇప్పించేందుకు నీ వెంట పడుతం. రైతు రుణమాఫీ పూర్తయ్యేదాక నీ వెంట పడుతాం. రైతుబంధు వేసే దాకా పోటీ పడి నీ వెంట పడుతాం. మాకు కుమ్ములాటలు లేవు.. దింపుడుకళ్లం ఆశలు పెట్టుకోకు. వి ఆల్ ఆర్ వన్.. బీఆర్ఎస్ నాయకులది, కార్యకర్తలది ఒకే మాట, ఒకే బాట.. మా మాట కేసీఆర్ మాట.. మా బాట కేసీఆర్ బాట. మా అందరి ఆశయం తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే. నువ్వు దింపుడకళ్లం ఆశలు పెట్టుకోకు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. స్టేట్ ఫ్యూచర్ గురించి ఆలోచించే వాడివి ఇలాంటి పనులు చేయవు. ఇలాంటి వెకిలి మాటలు మాట్లాడవు. కమీషన్ల కోసం బిల్లులు ఇస్తివి. కానీ మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వక పంటలు ఎండబెడుతున్నవ్. ఇదేనా స్టేట్ ఫ్యూచర్. ఇదేనా నీకుండే బాధ్యత. స్టేట్ ఫ్యూచర్ పట్ల కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉంది. తలసరి ఆదాయంలో, విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేశాం. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. మాకు స్టేట్ ఫ్యూచర్ పట్ల బాధ్యత ఉంది కాబట్టి మేం పని చేశాం. మీకు బాధ్యత లేదు కనుక అగ్గిపెట్టెల్లాగా ప్రాజెక్టులు కూలిపోతున్నయ్, నీ నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నయ్, రైతుల, చేనేత, ఆటో కార్మికులు రోజుకు ఒకరు పిట్టల్లా రాలిపోతున్నారు.. అన్ని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడరని విమర్శించారు. గతంలో ఎస్ఆర్ఎస్ ఉచితంగా చేయాలన్న కాంగ్రెస్.. ఇప్పుడు డబ్బులు కట్టాలని పేదలను వేధిస్తున్నదని మండిపడ్డారు. ఫార్మా సిటీ భూముల విషయంలో తాము అధికారంలోకి వస్తే వారి భూములు తిరిగి ఇస్తామని రైతులకు చెప్పారని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మరో 15 వేల ఎకరాలు సేకరిస్తున్నారని ధ్వజమెత్తారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలను ఏమనాలన్నారు. ఫార్మా సిటీ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, లేకపోతే ఫార్మా సిటీ నిర్మాణం చేసి యువతకు ఉద్యోగాలు కల్పించండి. అసెంబ్లీలో మాట్లాడిన తీరునుబట్టి కాంగ్రెస్ ముసుగువేసుకున్న బీజేపీ వ్యక్తి రేవంత్ అని నిన్న బయటపడిందని చెప్పారు. శనివారం నాటి రేవంత్ ప్రసంగం అంతా మోదీని ప్రసన్నం కోసమేనన్నారు. మోదీ మంచోడు.. కిషన్ రెడ్డి చెడ్డోడని రేవంత్ అంటారని, అటు రాహుల్ గాంధీ మాత్రం మోదీ చెడ్డ వ్యక్తి అని అంటారని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు రేవంత్ సర్కార్‌ను బండకేసి కొట్టారని, 15 నెలలకే రాష్ట్రానికి ఈ ప్రభుత్వం భారమైందని ధ్వజమెత్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి మీ పనితనానికి నిదర్శనమన్నారు. రుణమాఫీపై కూడా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ రెండు విడుతల్లో కలిపి రూ.28 వేల కోట్లు మాఫీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది రూ.18 వేల కోట్లు మాత్రమేనన్నారు. సంపూర్ణ రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని, లేదంటూ మీరు ముక్కు నేలకు రాయాలని సవాల్ విసిరారు. మధిరకు పోదామా.., కొడంగల్ పోదామా, సిద్దిపేట పోదామా.. ఏ ఊరుకు పోదామో చెప్పాలన్నారు. ఎప్పటిలోగా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి ఏకపక్షంగా సస్పెండ్ చేశారని విమర్శించారు.

## తెలంగాణ హిస్టరీ.. ఫ్యూచర్ కేసీఆరే

**నిజామాబాద్, (నినాదం):** తెలంగాణ హిస్టరీ, తెలంగాణ ఫ్యూచర్ రెండు కూడా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆరేనని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చి చెప్పారు. తానే తెలంగాణ ఫ్యూచర్ అని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నేను స్టేట్ ఫ్యూచర్ అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి రాసి పెట్టుకోండి.. తెలంగాణ హిస్టరీ కేసీఆర్. తెలంగాణ ఫ్యూచర్ కూడా కేసీఆరే' మీరు ఏ రకంగానూ సరితూగరు' అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. తమకు తెలంగాణ అంటే టాస్క్ అని, ఇతరులకు తెలంగాణ అంటే రాజకీయం అని తెలిపారు. కేసీఆర్ అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, నిద్రలో కూడా కేసీఆర్ కేసీఆర్ అంటున్నారని విమర్శించారు. గౌరవ మర్యాదలు అనేటివి కొనుక్కుంటే వచ్చేవి కావని.. మన నడవడిక, మాటతీరు, పని పేరు బట్టి ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మాట్లాడితే ఏం మాట్లాడుతున్నారో అని ప్రజలు టీవీలను ఆన్ చేస్తారని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు టీవీని మ్యూట్ చేసే పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే ముందుగానే సెన్సార్ బోర్డు వద్దకు వెళ్లి ఏ సర్టిఫికెట్ తీసుకొని వినాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని విమర్శించారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో అబద్ధాలు చెప్పి తిట్లు తిని పాపాన్ని మూట కట్టుకోవద్దని రేవంత్‌కు సూచించారు. రంజాన్ తోఫాలు ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంజాన్ సమయంలో మసీదుల సుందరీకరణ కోసం బీఆర్ఎస్ హయాంలో ఒక్కో మసీదుకు రూ.లక్ష ఇచ్చే వాళ్లమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క మసీదుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ముస్లింల వైపున ఏ పార్టీ నిలుస్తుందో దీన్ని బట్టి తేటతెల్లమైందని తెలిపారు. ముస్లింలకు ఇచ్చిన హామీలు అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, తక్షణమే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఇఫ్తార్ విందులో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ మేయర్ నీతుకిరణ్, మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా, మాజీ రెడ్కో చైర్మన్ అలీం, బాన్సువాడ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శిర్పరాజు, సుజిత్ సింగ్ ఠాకూర్, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్, మాజీ టీఎస్పీఎస్ డైరెక్టర్ సుమిత్రానంద్, మైనార్టీ నేతలు నవీద్ ఇక్బాల్ , ఇమ్రాన్, మతీన్, జాగృతి నాయకులు అవంతి రావు, రెహాన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మా అభిమతం

ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా వరంగల్ జిల్లాకు మామునూర్ విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ప్రత్యేక కృషి వల్ల వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఎన్నో అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేపట్టి, లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు.



**అప్పులపాలు చేసిన కేసీఆర్...**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వం రూ.8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిందని, ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ కూడా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తెలంగాణ సాధనలో తొలి, మలి దశలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలతో రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ జాతిపితలుగా నిలుస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని, అందుకే వరంగల్ అంటే తనకు ప్రత్యేక అభిమానమన్నారు. వరంగల్ ను హైదరాబాద్ కు పోటీపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డు సమస్య త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 1289 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మాఫీ కింద రూ.92 కోట్ల 74 లక్షల చెక్కును పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజ్ కింద రూ. వంద కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తిరగబడితే కాంగ్రెస్ సర్కారు గల్లంతే : జాన్‌వెస్లీ

**ఇల్లంతకుంట రూరల్, మార్చి16 :** రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడంతో పాటు, వారి నోట్లో మట్టికొట్టే విధంగా వ్యవహరిస్తోందని, రైతులు తిరగబడితే కాంగ్రెస్ సర్కారు గల్లంతవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వె ధ్వజమెత్తారు. రంగనాయకసాగర్ ఎల్ఎం6 కెనాల్ కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో రిలేనిరాహారదీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అంతకు ముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నా సాగునీళ్ళు లేక రైతులు భూములను పడావుపెట్టి అడ్డామీది కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని, కాల్వ కోసం రైతుల పోరాటం న్యాయమైందని, ఎల్ఎం 6 కెనాల్ తవ్వేంత వరకు రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. కాల్వ నిర్మాణం కోసం కనీసం రూ.10 కోట్లు ఖర్చుపెట్టలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, ఇంకా రూ.10 వేల కోట్లు మిగిలి ఉందని, రైతు భరోసా ఊసేలేదని, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల హామీని ప్రభుత్వం విస్మరించిందన్నారు. మహిళలకు రూ.2500లు, దళితులకు రూ.12లక్షల హామీ మట్టిలో కలిసిపోయిందని, 2 లక్షల ఉద్యోగాల ఇస్తామని ఇప్పటి వరకు చడీ చప్పుడు లేదన్నారు. హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పతనం తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి చూపుతున్నదని, కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసేలేదని, బయ్యారం ఉక్కుకర్మాగారంపై నోరుమెదపడం లేదని మండిపడ్డారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసేలా ఉందని, ఉత్తరాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు పెంచేలా మేలు చేస్తోందన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గన్నారం నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.



## గ్రూప్-1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్


హైదరాబాద్ : గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్-1, 2, 3 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరో పణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రతినిధులు ఆదివారం నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, శాసన మండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్ కి ఒక హాల్ టికెట్ నంబరు, మెయిన్స్ కి మరొక హాల్ టికెట్ నంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు.

## మాటలు జాగ్రత్త హరీష్..!

విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై హరీష్ రావు చేసిన వ్యాఖ్యల పట్ల స్పందించిన ఆయన.. బీఆర్ఎస్ నేత పై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరడుల ఆజానుబాహుడు హరీష్ రావుకు మెదడు మోకాళ్లలో ఉందో.. ఎక్కడ ఉందో అర్థం కావడం లేదని, సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కానీ, అధికారంలో పదేళ్లలో కానీ కేసీఆర్ మాట్లాడిన భాషను ప్రజలు గమణించారని అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో కుటుంబ సభ్యలను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం తగదు అని, ఇలా మరోసారి పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం హరీష్ రావుకు బూతు పురాణంలా అనిపించిందా అని ప్రశ్నించారు. ఒళ్లు బలిసి మాట్లాడుతున్నావా లేక తోలు మందం అయ్యి మాట్లాడుతున్నావా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ మామ మాట్లాడితే మంచి మాటలు.. సీఎం రేవంత్ రెడ్డి సమాజం పట్ల బాధ్యతతో మాట్లాడితే బూతు పురాణంలా అనిపిస్తోందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మామ జాతిపిత అనుకుంటున్నారా..? తిట్ల పురాణానికి బ్రాండ్ అంబాసిడర్ కేసీఆర్ అని హాట్ కామెంట్స్ చేశారు. మీ కుటుంబ సభ్యులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే మీరు సహిస్తారా అని ఫైర్ అయ్యారు. అంతేగాక మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తాం జాగ్రత్త అని కాంగ్రెస్ ఎమ్మెల్యే మాస్ వార్నింగ్

## రేవంత్ రెడ్డి.. నీకు ఇదేం అలవాటు

**హైదరాబాద్, (నినాదం):** మరో కేసీఆర్ లా రేవంత్ రెడ్డి తయారయ్యారని ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కేసీఆర్ కుటుంబంపై రేవంత్ అవినీతి ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలు ఎప్పటివరకూ బయట పెడతారో ఆయన డేట్ చెప్పాలి. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ అంశాలపై చర్యలేవి. కేసీఆర్ అవినీతి చేసిన లక్షల కోట్లను ఎందుకు వెనక్కి తేలేకపోతున్నారు. కేసీఆర్ అవినీతి సొమ్మును వెనక్కి తెస్తారని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. కల్వకుంట్ల కుటుంబసభ్యులను అరెస్ట్ చేస్తా, బొక్కలో వేస్తానని రేవంత్ చెప్పారు. కానీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. కాంగ్రెస్ సర్కార్ హామీల ఎగవేత, సమాధానాల దాటవేత అన్న ధోరణి ప్రదర్శిస్తోంది. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. " తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఏకపాత్రాభినయం చూశాం. రేవంత్ తన కాలేజీ రోజుల్లో ఇలాంటి ఏకపాత్రాభినయం చేసినట్లు ఉన్నారు. నేను గవర్నర్ ప్రసంగంపై ప్రశ్నిస్తే ఎక్కడా సమాధానం చెప్పకుండా దాటవేశారు. జవాబులు చెప్పకుండా కేవలం ఎదురుదాడి చేయడమే కనిపించింది. పస లేని, మ్యాటర్ లేని ఏకాపాత్రాభినయం మాత్రమే రేవంత్ చేశారు. శాసన సభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఏ హామీలు గెలిపించాయో.. ఆ గ్యారెంటీలకే చట్టబద్ధత లేకుండా పోయింది. శాసనసభ ఇంకా మరికొన్ని రోజులు కొనసాగుతుంది. ఆరు గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా?. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితిలో రేవంత్ సర్కార్ ఉంది. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయా?, ఇంకెవరైనా అడ్డుకుంటున్నారా? అనేది రేవంత్ చెప్పాలి. రుణమాఫీ పూర్తి చేశామని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారు. నిర్మల్ జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లయినా సరే రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధం. మేనిఫెస్టోలో పెట్టని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ డెవలప్మెంట్, మూసీ ప్రక్షాళన, హైడ్రా అంశాలను ఎందుకు ఎత్తుకున్నారు. లంకె బిందెల కోసమా?. మీ ఆస్థాన గుత్తేదారుల జేబులు నింపే శ్రద్ధ పేదలకు మంచి చేసేందుకు లేదా?. కాంగ్రెస్, బీఆర్ఎస్ దూప్ ఫైట్ చేస్తున్నాయి. బీఆర్ఎస్ నేతను శాసనసభ నుంచి బహిష్కరించి దానిపైకి చర్చ డైవర్ట్ చేస్తున్నారు. మీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరగలేదంటే ఎలా?. దుబాయ్‌లో కేటీఆర్ ఏం చేశారో రికార్డులు ఉన్నాయన్నారు. వాటిని బయటపెట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మళ్లీ నేనే ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ చిట్ చాట్‌లో చెప్పారట. అంటే ఆయనకు నమ్మకం లేక అలా చెప్పారేమో. మంత్రులు ఆయన్ను ప్రశాంతంగా ఉండనివ్వడం లేదని ఇక్కడే అర్థమవుతోంది. మరో ఐదేళ్లు కాదు.. ఈ ఐదేళ్లయినా సీఎంగా ఉంటారో లేదో చూసుకోండి. రేవంత్ ముందు ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులను సరిగ్గా కాపాడుకోవాలని" అన్నారు.



## ఏపీలో నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**అమరావతి (నినాదం):** పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి భయాలూ లేకుండా విద్యార్థులంతా చక్కగా పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలు సాధించాలని లోకేశ్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్క విద్యార్థి సకాలంలో పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడికీ గురి కాకుండా ఎగ్జామ్స్ రాయాలని సూచించారు. సంవత్సరం పాటు పడిన కష్టానికి సరైన ప్రతిఫలం వచ్చే సమయం ఇదేనని అన్నారు. ప్రశాంతంగా ఉండాలని, పరీక్ష కేంద్రాల్లో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లోకేశ్ చెప్పారు. సమయాన్ని వృథా కాకుండా టైమ్ మేనేజ్మెంట్ చేయాలని, సకాలంలో అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాసేలా దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కేంద్రాల్లో ఇప్పటికే అన్నీ సౌకర్యాలు కల్పించామని, ఎండాకాలం నేపథ్యంలో మంచినీరు సహా ఇతర సౌకర్యాలు కల్పించినట్లు మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. కాగా, సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియం, ఎన్సీఈఆర్టీ సిలబస్‌తో 6,49,884 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం విద్యాశాఖ అధికారులు 3,450 పరీక్షా కేంద్రాలను ఇప్పటికే సిద్ధం చేశారు. ఉదయం 9:30 గంటల నుంచీ మధ్యాహ్నం 12:45 గంటల వరకూ పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు. అలాగే మాస్ కాపీయింగ్ వంటివి జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లూ చేశారు. మరోవైపు పదో తరగతి విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారందరికీ పరీక్షలు అయ్యేంత వరకూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్టు ప్రకటించింది. ఎక్కువ మంది విద్యార్థులు పల్లె ప్రాంతాల నుంచి పట్టణాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు అనుగుణంగా బస్సులు నడపనున్నట్లు ఇప్పటికే ఏపీఎస్ ఆర్టీసీ సైతం ప్రకటించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో హాల్ టికెట్ చూపించి విద్యార్థులు ఉచితంగా బస్సు ఎక్కొచ్చని అధికారులు వెల్లడించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
17 మార్చి 2025
www.ninadam.co.in

### ఆసియా తొలి మహిళ
## వ్యోమగామి కల్పనా చావ్లా

కల్పనాచావ్లా.. భారతదేశ గర్వించదగ్గ వ్యోమగామి. ప్రపంచ వ్యాప్తంగాఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహిళ. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ, అంతేకాక ఇండో - అమెరికన్ మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని ఆమె నిరూపించారు. ఎందరో యువతులకు స్ఫూర్తి ప్రదాత గా నిలిచారు.

కల్పనా చావ్లా, భారత దేశం లో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో సంప్రదాయ శాఖాహార ఒక పంజాబీ కుటుంబంలో మార్చి17, 1962 లో పుట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా . సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని రగిలించాయి. కల్పనా చావ్లా ముందుగా, కర్నాల్ లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు.
పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1982లో అమెరికాకు వలస వెళ్లారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరింగ్" లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వవిద్యాలయం నుంచి 1984 లో పొందారు. 1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పి. హెచ్ .డి ని బౌల్డెర్ లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు.
భారత దేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె. ఆర్. డి. టాటా యే తనకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నానని చెపుతుండే ఆమె చెపుతుండే వారు. లింగ వివక్షతను అధిగమించి తల్లి సహకారంతో కల్పన చిన్ననాటి నుంచే ఆకాశంలో విహరించాలనే కోరికను సాకారం చేసుకున్నారు. కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. 1988లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఏమ్స్ రిసెర్చ్ సెంటర్లో ఉద్యోగంలో చేరారు. నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. 1991లో ఆమెకు అమెరికా పౌరసత్వం లభిం చింది. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంత రిక్షయానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. తన మొదటి స్పేస్ మిషన్‌లో భాగంగా కొలంబియా %యూ%-87 అంతరిక్ష నౌకలో ప్రయాణించేటప్పుడు ఆమె అప్పటి భారత ప్రధాని ఐకే గుజ్రాల్‌తో మాట్లాడారు. ఆ సమయంలో అంతరిక్షం నుంచి తీసిన హిమాలయాల ఫోటోలను గుజ్రాల్‌కు చూపించారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయవం తంగా నిర్వహించారు. భారత మూలాలు ఉన్న కల్పన 40 ఏళ్ల వయసులో, 2003లో చనిపోయారు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ ఆమె ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూమి వాతావర ణంలోకి ప్రవేశిస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కల్ప నతో పాటు ఆమెతో కలిసి ప్రయాణిస్తున్న మరో ఆరుగురు సిబ్బంది కూడా మరణించారు. కొలంబియా అంతరిక్ష నౌక షెడ్యూల్ ల్యాండిం గ్‌కు 16 నిమిషాల ముందు అమెరికాలోని టెక్సాస్ ప్రాంతంలో కూలిపోయింది.

ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అందజేస్తుంది. కల్పన గౌరవార్థం దేశంలోని ఎన్నో విద్యాసంస్థలకు, అవార్డులకు ఆమె పేరు పెట్టారు. యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు కర్ణాటక ప్రభుత్వం 2004లో కల్పనా చావ్లా అవార్డును ఏర్పాటు చేసింది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగి, పట్టుదల, అందుకు తగిన కృషి తోడుగా, చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన ఎన్నో కష్టనష్టాలు ఎదురైనా, అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆ క్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించి, రాష్ట్రపతి నుంచి అభినందనలు అందుకున్నారు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. "పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకు పోయాయి. అందుకు నాన్నే కారణం." అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇంటర్వ్యూలో కల్పన వివరిం చారు. "ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనస్ఫూర్తిగా చేయా లను కోవాలి. ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,.. దానిలో లీనమై అనుభవించాలి" అని యువతులకు సందేశం ఇచ్చేవారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### పరీక్షలు ఎలా రాయాలి?
## ఎలా సిద్ధపడాలి?

ఉభయ తెలుగు రాష్ట్రాల లో పరీక్షల సీజన్ వచ్చేసింది ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి పదవ తరగతి పరీక్షలు ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్నాయి పరీక్షల సీజన్ లో విద్యార్థులు పాటించ దగ్గ నియమాలు
లి(1)లి పరీక్షలు దగ్గరపడ్డాయి కావున మనస్సు ప్రశాంతంగా ఉంచుకోండి. ఆత్మవిశ్వాసం కోల్పోవద్దు. భయం, చిరాకు, నిరాశ, ఆందోళనలు ప్రక్కన పెట్టాలి. లి(2)లి మీరు ఇన్ని రోజులు చదివారు, అభ్యసించారు, విన్నారు, కృషి చేసారు కావున మీదే విజయం అని పాజిటివ్ థింకింగ్ తో ఉండండి. లి(3)లి సమయం వృదా చేయకుండా మంచి ప్లానుతో, పట్టుదలతో ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్లు ఎక్కువగా చదవండి. లి(4)లి పరీక్షలకు వచ్చేటప్పుడు మరీ ఎక్కువగా లేక అస్సలు తినకుండా ఉండకండి. మితంగా తినండి (ఆయిల్ తక్కువగా ఉన్న టిఫిన్, ఆహారం తీసుకోండి) పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు, పండ్ల రసాలు శక్తితో నింపుతాయి. లి(5)లి మరీ ఇబ్బంది, బిగుతుగా ఉండే దుస్తులు ధరించకుండా, అనుకూలంగా ఉండే డ్రెస్సులు వేసుకోండి. లి(6)లి మీరు కూర్చున్న స్థలంలో అనవసర కాగితాలు లేకుండా చూసుకోండి. కూర్చున్న తర్వాత ఐదు సార్లు శ్వాస గట్టిగా పిలుస్తూ వదులుతూ రిలాక్స్ అవ్వండి. ఇలా చేయడం వల్ల పరీక్ష రాసేంతవరకు ఎంతో ప్రశాంతంగా ఉంటారు. లి(7)లి ప్రశ్నాపత్రము చేతికి రాగానే ప్రశ్నాపత్రాన్ని నిబంధనలతో పాటు చదవండి. లి(8)లి ఏ ఏ ప్రశ్నలకు సమాధానాలు ఎలా వ్రాయాలో నిర్ణయించుకోండి. మీకు బాగా తెలిసిన సమాధానాలు చక్కగా మొదట వ్రాయండి. లి(9)లి సమాధానాలు మధ్యలో గుర్తు రాకపోతే, మీరు ఆ ప్రశ్నకు సమాధానం చదివిన తీరు జ్ఞాపకం చేసుకోండి. లి(10)లి మీరు రాసే సమాధానాలలో అందంగా, నీట్ గా, విషయవంతంగా ప్రజెంట్ చేయండి. లి(11)లి మీరు వ్రాసే సమాధానాలలో హెడ్డింగ్స్, సబ్ హెడ్డింగ్స్ బాగా కనిపించేలా చేయండి (అవసరమైతే బ్లూ, బ్రౌన్, పింక్ స్కెచ్ లు ఉపయోగించండి. స్కెచ్ వాడకానికి అనుమతి ఉంటే). జామెంట్రీ బాక్స్ లో వస్తువులు, హాల్ టికెట్ తో పాటు ఆత్మవిశ్వాసం, ధైర్యం, పాజిటివ్ థింకింగ్ లను నింపుకోండి. లి(12)లి మీకు సమాధానాలు తెలియని ప్రశ్నల వద్ద అనవసరంగా విలువైన కాలాన్ని వృధా చేయవద్దు. బాగా సమాధానాలు తెలిసిన వాటినే ముందుగా వ్రాయండి. లి(13)లి జరిగిపోయిన పరీక్షల గురించి ఎట్టి పరిస్థితులలో ఆలోచించవద్దు. లి(14)లి ఒక్క మార్పు, రెండు మార్కుల ప్రశ్నలకు చాలా దీర్ఘ సమాధానాలు వ్రాస్తూ సమయాన్ని వృధా చేయకండి. లి(15)లి ప్రతిరోజు ఉదయం లేవగానే లినేను పరీక్ష బాగా వ్రాస్తానులి అని 7 సార్లు అనుకోండి. లి(16)లి మీ విద్యా సంస్థ, పేరెంట్స్ ఫోన్ నెంబర్లు మీ దగ్గర ఉండటం వల్ల ఏదైనా సమస్య ఏర్పడితే వీరి సహాయం పొందవచ్చు. లి(17)లి ప్రశ్నాపత్రం, జవాబు పత్రం, కోడ్ సిస్టం లో దేనిగురించి అయినా అనుమానం వస్తే నిస్సందేహంగా ఇన్విజిలేటర్ ని అడగండి. ప్రశ్న నెంబర్ రాసి జవాబు రాయండి. ప్రశ్న మొత్తాన్ని వ్రాయవద్దు. లి(18)లి సెల్ ఫోన్, స్లిప్స్, అనవసరమైన వస్తువులు తీసుకెళ్లవద్దు. లి(19)లి పరీక్ష చివరి సమయం దాకా పరీక్ష హాల్లో ఉండండి. లి(20)లి ఏదైనా ప్రశ్న, బిట్ తెలియకపోతే కొంతైనా వ్రాయడానికి ప్రయత్నించండి. అనుమానం ఉన్న ప్రశ్నకే చాయిస్ రాయండి. సమయం ఉంటే రాసిన దానిని సరిచూసుకోవచ్చు. లి(21)లి విజయం మీ సొంతం అవుతుందని భావించండి. ఎందుకంటే దాని గురించే ఆలోచిస్తున్నారు కాబట్టి మనసును ప్రశాంతంగా పెట్టుకొని పరీక్ష రాస్తే మంచి మార్కులు సాధిస్తారు. ఆల్ ద బెస్ట్

కామిడి సతీష్ రెడ్డి
స్కూల్ అసిస్టెంట్ బయాలజీ
ములుగు పల్లి ఉన్నత పాఠశాల ,
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా
9848445134

# నిజాం వ్యతిరేక పోరాట యోధుడు మందుముల

### మందుముల నరసింగరావు జయంతి



మందుముల నరసింగరావు (మార్చి 17, 1896 – మార్చి 12, 1976) నిజాం విమోచన పోరాట యోధుడు, రాజకీయ నాయకుడు, పత్రికా రచయిత, న్యాయవాది, ఆంధ్ర జనసంఘ స్థాపకులు, సంఘ సంస్కర్త, పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయినారు. పర్షియన్ భాషలో కూడా అయన గొప్ప పండితులు, పత్రికా రచయితగా పేరు పొందారు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలు చేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టారు. మందుముల, సమర రంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు) లో జరిగిన 6వ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. 1938-42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు. బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషి చేశారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు. 1957-62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పని చేశారు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించారు.

మందుముల నరసింగరావు...
టేకుమాల రంగారావు, మాడపాటి హనుమంత రావు, మిట్ట లక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకి రామయ్య, బూర్గుల రామకృష్ణా రావు, బోయినపల్లి వెంకట రామారావు, కొమ్మవరపు సుబ్బారావు బూర్గుల నరసింహా రావు, డాక్టర్ పందింటి రామస్వామి నాయుడు తదితరులతో కలిసి 'ఆంధ్ర జనసంఘం'ను స్థాపించారు.

హైదరాబాద్ సంస్థాన ఆధునిక చరిత్రలో రావి నారాయణరెడ్డి, ముఖ్దూం మొహియుద్దీన్ వంటివారు అతివాద వర్గం ప్రతినిధులు కాగా, బూర్గుల రామ కృష్ణారావు, మందుముల నరసింగ రావు, మాడపాటి హనుమంత రావు, మాదిరాజు రామకోటీశ్వర రావుతదితరులు మితవాదులు.
భువనగిరిలో జరిగిన ఆంధ్రమహా సభలకు వివిధ గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై వచ్చిన వారు...రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణరావు లాంటి ప్రముఖులను ఎడ్ల బండ్ల మీద ఊరేగించారు. ఆయన బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశారు. 1952లో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957-62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. యాభై ఏళ్ల హైదరాబాదు నగర సమగ్రచరిత్ర ఈ గ్రంథం. హైదరాబాదు రాజకీయ సామాజిక జీవనంలో ప్రధానపాత్ర పోషించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మందుముల నరసింగరావు కలం నుండి వెలువడిన రచన. ప్రత్యక్ష సాక్షిగా ఆయన కథనం.

మందుముల నరసింగరావు కూతురు అనంతలక్ష్మిని బూర్గుల రామకృష్ణారావు రెండో వివాహం చేసుకున్నారు. సమర యోధుడిగా పేరుపొందిన మందుముల రామచంద్రారావు ఆయన సోదరుడు. మార్చి 12, 1976 న మందుముల మరణించారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# బహుముఖ ప్రజ్ఞాశాలి నాళం కృష్ణారావు

### నాళం కృష్ణారావు వర్ధంతి



నాళం కృష్ణారావు (జనవరి 18 , 1881 – మార్చి 17, 1961) బాల సాహిత్యబ్రహ్మ, మధుర కవి. తెలుగు వైతాళికుడు. సంఘ సంస్కర్త. గౌతమీ గ్రంథాలయం స్థాపకుడు."మానవసేవ" పత్రిక సంపాదకులు. స్వాతంత్ర్య సమర యోధుడు, బహు భాషావేత్త.
బ్రహ్మ సమాజం మతస్థుడిగా తన గురువు అయిన కందుకూరి వీరేశలింగం పంతులుగారి కన్నా ముందే జంధ్యాన్ని పరిత్యజించారు. స్త్రీ విద్యను ప్రోత్సహించారు. వితంతు వివాహాలు జరిపించారు. ఇతర కులస్థులతో తన పెద్ద కుమారునికి వివాహం జరిపించారు. చింతా శేషయ్య అనే అట్టడుగు కులస్థుడికి తన యింట్లో నివాసం ఏర్పరిచి బ్రహ్మ మతస్థుడిగా తీర్చిదిద్దారు.

ఇక సాహిత్యం విషయానికి వస్తే...నాళం కృష్ణారావు అద్భుతమైన భావుకుడు.
బాలసాహిత్యంలో నాళంది అగ్రస్థానం. ప్రకృతి కవిత్వంలో , భావ కవిత్వంలో నాళంది అందె వేసిన చేయి. అయన పద్యాలు తెలుగు భాషకు సొబగులు. వాటిని చదివితే తెలుగు భాష సుపరిచితమై, పద్య రచనా పాటవం పెరుగుతుంది. వినూత్న
భావాలు మదిలో మెదలుతాయి. చిన్న చిన్న కథల్ని తేటగీతి పద్యాల్లో చెప్పటం నాళం ప్రత్యేకత. ముఖ్యంగా పిల్లలకు తెలికగా అర్థమయ్యే రీతిలో పద్యాలు
రచించారు. చిన్ని చిన్ని పదాలతో తేట తెలుగు పలుకుల రుచి చూపించారు. తేటగీతులలో అద్భుత కావ్యరచనలు చేశారు. నాళం కృష్ణారావు 1881 జనవరి 18 తేదీన నాళం కామరాజు, లక్ష్మమ్మల చివరి సంతానంగా తూర్పుగోదావరి జిల్లా మండపేట గ్రామంలో జన్మించారు. 1911-15 ప్రాంతాలలో ఆయన నిర్వహించిన తొలి తెలుగు సచిత్రమాస పత్రిక 'మానవ సేవ'.
పుస్తక పఠనాసక్తిని కలిగించేందుకు 1898వ సంవత్సరంలో రాజమహేంద్ర వరంలో వీరేశలింగం గ్రంథ భాండాగారాన్ని నెలకొల్పారు. అదే క్రమంగా వృద్ధి చెంది వసురాయ గ్రంథ మండలిగా మారింది. దానికే సర్వజన గ్రంథ మండలి అనే పేరు కూడా వచ్చింది. ఎలాంటి విచక్షణకు తావు లేకుండా సమాజం లోని సర్వ సభ్యులకు గ్రంథాలయం ప్రవేశాన్ని కలిగించింది.
కృష్ణారావు పదిహేడో ఏట రాజమండ్రిలో గౌతమీ గ్రంథాలయాన్ని స్థాపించారు. ఈ గ్రంథాలయమే ఈ నాటికీ అదే పేరుతో ఆంధ్ర దేశంలోని విలువైన, ప్రముఖమైన గ్రంథాలయాల్లో ఒకటిగా విరాజిల్లుతున్నది. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అధ్యక్షులుగా, నాళం కృష్ణారావు కార్యదర్శిగా ఉన్న రోజుల్లో స్వర్ణయుగాన్ని చూసింది గౌతమి. శ్రీకృష్ణరాయ ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని సంకలనం చేశారు. కందుకూరి వీరేశలింగం పంతులు స్థాపించిన హితకారిణీ సమాజానికి, వీరేశలింగ పాఠశాలకు పంతులు తర్వాత జీవితాంతం అధ్యక్షులుగా పని చేశారు.

ఆయన రాసిన 'గాంధీ విజయధ్వజ నాటకం' (1921), 'గాంధీ దశావతార లీలలు' (1932) గ్రంథాలను బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. పదివేల సామెతలు జాతీయ లోకోక్తులు పేరుతో సేకరించారు. కృష్ణారావు లాఠీఛార్జి, జైలు జీవితం మరొక పార్శ్వం సాహిత్యం. బాల్యం నుండి తుదిశ్వాస వరకు తేటగీతులలో కావ్య రచన చేశారు. కృష్ణారావు ఆశలన్నీ భావిభారత పౌరులయిన పిల్లల పైనే ఉండేవి. అందుకే ఆయన కావ్యనాయకుడు పిల్లవాడు. ఆయా 'గోరుముద్దలు', 'మీగడ తరగలు', 'వెన్న బడుగలు', 'పాల తరగలు' 'తేనె చినుకలు' తినిపిం చారు. 'వెన్నెల వెలుగులు', 'విరిదండ', 'దీపావళి' 'పాపాయి' లను అందించారు.

మీగడ తరకలు (కవితాసంకలనం) గోరుముద్దలు, వెన్న బుడగలు, పాల తరకలు, తేనె చినుకులు, వెన్నెల వెలుగులు, విరిదండ, దీపావళి, ముద్దు – పాపాయి, గ్రంథాలయ సూక్తులు, మిత్ర లేఖావళి, అనుతాపము, దేశమాత పరిదేవనము, వితంతు వివాహ చరిత్ర, స్త్రీల యెడ పురుషుల గావించు, పంచ మహా పాతకాలు, ప్రేమ సాగరము, తెలుగు జాతీయములు, శ్రీ కృష్ణరాయాంధ్ర విజ్ఞాన సర్వస్వము, గాంధీమహాత్ముని దశావతార లీలలు తదితర రచనలు చేశారు. వీటిలో కొన్ని పుస్తకాలను గుంటూరులోని బొమ్మిడాల ఛారిటబుల్ ట్రస్ట్ వారు 2011 లో పునర్ముద్రణ గావించారు. ఆయన సతీమణి నాళం సుశీలమ్మ తమ విదేశీ వస్త్రాలన్నీ దహనం చేసి, మహాత్ముడు రాజమండ్రి వచ్చినప్పుడు ఆయనకు పండ్లరసం అందించారు. కృష్ణారావు నిరాడంబరుడు. కీర్తికాంక్షా రహితుడు. 'సేవ'కే ప్రాధాన్యం ఇచ్చిన మనిషి. తమ అనంతరం మానవసేవ చేయాల్సిందిగా, తన తనయ కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మను నిర్దేశించారు. 1961 మార్చి 17 న మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## రాయప్రోలు సుబ్బారావు జయంతి



"ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు
గౌరవము"...అంటూ "జన్మభూమి" గీతాన్ని రచించి.. తెలుగు జాతి గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన సుప్రసిద్ధ రచయిత, కవి రాయప్రోలు సుబ్బారావు. నవ్య కవితా పితామహునిగా పేరుపొందిన రాయప్రోలు సుబ్బారావు (మార్చి 17, 1892 – జూన్ 30, 1984) తెలుగులో భావ కవిత్వానికి ఆద్యులు. ఈయన 1913లో వ్రాసిన తృణ కంకణముతో తెలుగు కవిత్వములో నూతన శకము ఆరంభమైనదని అంటారు. జాతీయోద్యమ కవిత్వాన్ని పుష్కలంగా రచించిన కవి రాయప్రోలు సుబ్బారావు. "నాదు జాతి, నాదు దేశము, నాదు భాష అను అహంకార దర్పనమందు" అని ప్రబోధిస్తూ జాత్యభిమానం, దేశాభిమానం, భాషాభిమానం ప్రతి ఒక్కరికీ నరనరాల్లో జీర్ణించుకు పోయేలా ఆయన సృజన చేశారు. ఒక కొత్త మార్గాన్ని పలుకుబడిని, భాషను దర్పనాన్ని ఇచ్చి నూతన యుగానికి సంస్థాపకుడుగా వెలసిన వారు రాయప్రోలు సుబ్బారావు. అభినవ కవితాయుగానికి ఆయన సంస్థాపకులు. నన్నయ్య తర్వాత తెలుగు కవిత్వ భాష ఆమూలంగా పరివర్తనం పొందింది రాయప్రోలు వల్లనే. ఆయన తెలుగు సంస్కృత భాషలే కాకుండా. రవీంద్రుని ప్రభావంతో భారతీయ జాతీయతా భావాలను కొత్త ఒరవడిలో తెలుగు కవితలో ప్రవేశపెట్టారు. రాయప్రోలు పరిపక్వమతులు, పాశ్చాత్య సాహిత్య విశారదులు, నవ్య కవితోపాసకులు. పాశ్చాత్య కవుల ప్రకృతి ఆరాధనా విధానాన్ని ఆకళింపు చేసుకున్న తెలుగు కవి. పాశ్చాత్య దేశాలలో పరిమళించిన ఈ భావుకతను రాయప్రోలు తెలుగులో సుసంపన్నం చేశారు. భావ కవితోద్యమానికి నాయకత్వం వహించి, తృణకంకణం, స్నేహలత, ఆంధ్రావళి, జడ కుచ్చులు లాంటి రచనలు చేసిన ఆయనకు 'కోకిలస్వామి' అనే బిరుదు ఉంది. సంస్కృత రచనలపై అతిగా ఆధారపడిన తెలుగు కవిత్వాన్ని స్వతంత్ర రచనలవైపు మళ్ళించారు. రాయప్రోలుది కేవలం అనుకరణ కాదు. తెలుగు, సంస్కృత భాషా పటిమను ఆయన వీడలేదు. సమకాలీన సమాజానికి అనుగుణంగా భావుకతను అల్లి తెలుగు కవితకు క్రొత్త సొగసులు అద్దారు. రాయప్రోలు గొప్ప జాతీయవాది. అంతేకాదు. తెలుగు జాతి అభిమాని. ఆయన దేశభక్తి గేయాలు ఎంతో ఉత్తేజకరంగా ఉంటాయి. అయన వ్రాసిన గీతాలలో అందరినోళ్లలోనూ బాగా నానిన జన్మభూమి" గీతంలో తెలుగుదనం, జాతీయాభిమానం, గత వైభవ సంకీర్తనం, ప్రబోధం లాంటివి తొణికిసలాడుతాయి. ఇప్పటికీ ఈ గీతం ఉత్తమ దేశభక్తి ప్రబోధంగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదు. "అవమానమేలరా! అనుమానమేలరా! భారతీ యుడ నంచు భక్తితో పాడ...లేరురా మనవంటి వీరులిం కెందు...ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగ బలమో జనియించినాడ వీ స్వర్గఖండమున ఏ మంచి పూవులన్ ప్రేమించినావో నిను మోచె ఈ తల్లి కనక గర్భమున...లేదురా ఇటువంటి భూదేవి యెందూ లేరురా మనవంటి పౌరులింకెందు. సూర్యుని వెలుతురుల్ సోకునందాక ఓడలా ఝుండాలు ఆడునందాక...అందాక గల ఈ అనంత భూతలిని మన భూమి వంటి చల్లని తల్లి లేదు పాడరా నీ తెలుగు బాల గీతములు పాడరా నీ వీర భావ భారతము". ఇంతకంటే గొప్ప దేశభక్తి పూరిత కవిత్వం ఇంకేముంటుంది. 1918లో ఉస్మానియా విశ్వ విద్యాలయం స్థాపించ బడి, తెలుగు శాఖ ఏర్పడటం జరిగాక, .. ఆయన ఉస్మానియా తెలుగు శాఖకు తొలి ఆచార్యుడిగా నియమింప బడ్డారు. ఆనాడు తెలుగు శాఖలో చదువుకున్న విద్యార్థుల్లో పల్లా దుర్గయ్య, అనుముల కృష్ణమూర్తి, ఠంయాల రంగాచార్యులు, అలాగే జువ్వాడి గౌతమరావు లాంటి వారు ఎందరో ఉన్నారు. 1958 ప్రాంతాల్లో జువ్వాడి గౌతమరావు జయంతి పత్రిక నడిపేవారు. దాన్లో సాహిత్యధార అనే శీర్షికను నిర్వహించేవారు. రాయప్రోలు అందులో రచనలు చేసేవారు. కాళిదాస మేము సందేశాన్ని దూత మేఘము అన్న పేరుతో యతి ప్రాసలు లేకుండా రాయప్రోలు వారు రచించగా, పలువురి విమర్శలకు గురైనారు. ఆయన ఒక పక్క కవిత్వంలో తెలుగు ప్రజల వంటి ధీరులింకెందునూ లేరని, ఏదేశ మేగినా జాతిగౌర వం నిలపాలని వ్రాస్తూనే, మరొక పక్క తెలంగాణలో ప్రజలు రాజ్యంతో వీరోచితంగా పోరాడు తుండగా నైజాం రాజ్యాన్ని పొగుడుతూ రచించారన్న పేరు మూట కట్టుకున్నారు. రవీంద్రుని శిష్యుడైన రాయప్రోలు సుబ్బారావు నిజాం ప్రభువునకు అనుకూ లంగా ప్రవ ర్తించడం.. ప్రజలకు వ్యతిరేకంగా ఉండటం నాటి జాతీయోద్యమ నాయకులకు నచ్చలేదు. "కోకిల స్వామి" బిరుదాంకితుడు అయిన రాయప్రోలు గురించి, కాళోజీ నారా యణరావు నా గొడవలో ...'ఓ కోయిలా.. ఏ మావి చివురులు తిని ఎవరిని పాడుతున్నావు?' రాయప్రోలును ఉద్దేశించి ఒక గేయం రాశారు. కట్టమంచి రామలింగారెడ్డి ఆయనను స్తుతించారు. రాయప్రోలు కవిత్వాన్ని జాతీయ భావ ప్రేరకంగా దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వంటి కవిత్వ ప్రేమికులు భావించి 1913 నాటి బాపట్ల ఆంధ్ర మహాసభల్లో వాటిని గానం చేయడం విశేషం. రాయప్రోలువారి సప్తతి సందర్భంలో విజయవాడలో జరిగిన సభలో...తాను రాయప్రోలు వల్ల ప్రేరణ పొందినట్లు తొలి రచనలు చేసినట్లు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ పేర్కొనడం గమనార్హం. రాయప్రోలు జూన్ 30, 1984న మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## క్రిస్టియన్ సమాజ ఆరాధ్యుడు సెయింట్ పాట్రిక్

**(17 మార్చి "సెయింట్ పాట్రిక్ డే" సందర్భంగా)**

ప్రతి ఏట 17 మార్చిన క్రిస్టియన్ మత సమాజం నిర్వహించుకునే మతపరమైన, సాంస్కృతిక వేడుకగా "సెయింట్ పాట్రిక్ డే"ను 1601 నుంచి ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. ఐర్లాండ్‌కు చెందిన సెయింట్ పాట్కిక్ వర్ధంతి సందర్భం గా నిర్వహించే ఈ వేడుకల్లో షెమ్రాక్ ఆకులు, ఆకుపచ్చ బీర్లు/పానీయాలు, ఆకుపచ్చ దుస్తువులు, పరేడ్లు, బ్యాండ్ మోతలు, మిలిటరీ యూనిట్ల సందడులు, ప్రత్యేక వంటల విందులు, నాట్యాలు లాంటివి విధిగా కలిపిస్తాయి.

**మత ప్రచారకుడిగా సెయింట్ పాట్రిక్:**
సెయింట్ పాట్రిక్ జననం బ్రిటన్‌లోని ధనవంతుల కుటుంబంలో జరిగింది. తన టీన్ ఏజ్‌లోనే శ్రామికులు కిడ్నాప్ చేసినతీసుకెళ్లి వెట్టిచాకిరీ చేయించడంతో పాటు గొర్రెల పెంపకం పనులు చేయిం చడం జరిగింది. అక్కడే పాట్రిక్‌ను దేవుడిపై విశ్వాసం పెరగడం, దేవుడు ప్రత్యక్షమై క్రిస్టియన్ మత ప్రచారం చేయమని ఆదేశించడం జరిగిందని చరిత్ర చెబుతున్నది. అక్కడి నుంచి తప్పించుకొని బ్రిటన్‌కు చేరిన తర్వాత ఐర్లాండ్‌కు వెళ్లి తన మత ప్రచారం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు క్రిస్టియన్ మత ప్రచారంతో పాటు చర్చిలు, మాన్‌స్టరీస్ స్థాపనలు వేగంగా జరి పారు. బిషప్‌గా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను మతం గొడుగు కిందికి తీసుకురావడంలో సఫలమైన సెయింట్ పాట్రిక్ వర్ధంతి రోజు ప్రపంచ క్రిస్టియన్ సమాజం పండుగ చేసుకోవడం ఆనవాయితీగా మారింది. సెయింట్ పాట్రిక్ డే వేదికగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ప్రత్యేకమైన విందులు, సంబరాలు చేసుకుంటున్న పౌర సమాజం కూడా శాంతి స్థాపన దిశగా తమ మత బోధనలను మానవత్వం పండించే విధంగా వినియోగించుకోవాలని కోరుకుందాం. సెయింట్ పాట్రిక్ డే శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## తిరుమలలో శ్రీవారి హుండీ ఆదాయం లెక్కింపు



**తిరుమల, మార్చి16(నినాదం న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వారాంతపు సెలవుదినాలు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీవారి చెంతకు చేరుకున్నారు. స్వామివారి దర్శానానికి భక్తులు 31 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లులేని భక్తులకు 18 గంటల్లో స్వామివారి సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న శ్రీ వేంకటేశ్వరస్వామిని 82,580 మంది భక్తులు దర్శించుకోగా 31,905 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ.4 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

### కూటమి పాలనలో హిందూ దేవాలయాలకు..

# రక్షణ కరువు

**• భూమన కరుణాకర్ రెడ్డి**



**అమరావతి, మార్చి16(నినాదం న్యూస్):** ఏపీలో కూటమి పాలనలో హిందూ దేవాలయాలకు రక్షణ కరువయ్యిందని టీటీడీ మాజీ చైర్మన్ , వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం తిరుపతిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన కాశీనాయన క్షేత్రాన్ని ప్రభుత్వం కూల్చివేసిందని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుగాని, సనాతన ధర్మ పరిరక్షకుడుగా చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కాశీనాయనపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై దాడి చేస్తే వారి తలలు తీస్తానంటూ భీకర ప్రతిజ్ఞలు చేసే పవనాందుల గొంతుక ఎందుకు మూగబోయిందని అన్నారు. కాశీనాయన క్షేత్రాన్ని కూల్చింది పవన్ సంబంధిత శాఖల అధికారులే అయితే విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎందుకు క్షమాపణ చెప్పారని నిలదీశారు. నారా లోకేష్, పవన్ కల్యాణ్ మధ్య ఉన్న వైరుధ్యాల వల్ల పవిత్ర క్షేత్రాలు నలిగిపోవాలా అని ప్రశ్నించారు. టైగర్‌జోన్ పరిధిలో ఉండడం వల్లే కాశీనాయనను కూల్చివేశామని దేవాదాయశాఖ మంత్రి సమాదానం ఇచ్చారని, టైగర్ జోన్‌లో ఉన్న శ్రీశైలం క్షేత్రాన్ని కూడా కూల్చివేస్తారా అంటూ మండిపడ్డారు. కూటమి పాలనకు హిందూ ధర్మానికి గడ్డుకాలం దాపురించిందని ఆరోపించారు. తిరుమల లడ్డూలో కల్తీనెయ్యి జరిగిందని పచ్చి అబద్దాన్ని వైసీపీ ప్రభుత్వంపై నిందలు మోపారని విమర్శించారు. ఏపీలో సనాతన ధర్మానికి జరుగుతున్న అన్యాయం, ఆలయాల విధ్వంసం, శ్రీవారి సన్నిధిలో అనాచారం, దళారీల మయంగా మారిన పవిత్రక్షేత్రం కాషాయదళానికి కనిపించడం లేదని కరుణాకర్ రెడ్డి ఆరోపించారు.

## ఏపీలో నేటినుంచి టెన్త్ పరీక్షలు



**అమరావతి, మార్చి16(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో నేటినుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 1వ తేదీ వరకు జరుగనున్న పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగనున్నాయి. అయితే ఫిజకల్ సైన్స్ , బయలాజీకల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియం 6.15 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 156 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 682 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే పరీక్షల హాల్ టికెట్లను ప్రభుత్వం జారీ చేసిందని అధికారులు వివరించారు.

### ఏమ్మా.. మా పవనన్న

# గ్లాస్ లేదా?..

**• మంత్రి లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు**



**అమరావతి, మార్చి16(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిన్న(శనివారం) స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఈ క్రమంలో పారిశుద్ధ్య కార్మికులను మంత్రి ప్రశంసించారు. మంగళగిరిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆల్ఫా అరేబియన్ రెస్టారెంట్ వద్ద టీ తాగారు. దీనికి సంబంధించిన ఆసక్తికర వీడియోను మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఇంతకీ ఆ వీడియోలో ఏముందంటే.. ఓ పారిశుద్ధ్య కార్మికురాలు మంత్రి లోకేష్‌తో సహా అందరికీ టీ అందిస్తుండగా.. ఏమ్మా, పవనన్న గ్లాస్ లేదా, ఈ గ్లాసులో ఇచ్చావు.. పవనన్న గ్లాస్ లో ఇవ్వాల్సింది కదా! అంటూ లోకేష్ సరదాగా మాట్లాడారు. ఈ క్రమంలో నారా లోకేష్ మాటలకు అందరూ నవ్వేశారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

**లాంఛనం పూర్తి..**

# అమరావతి పనులు ఇక పరుగులే..!

**అమరావతి, మార్చి16(నినాదం న్యూస్):**

ఇకనుంచి జెట్ స్పీడ్‌లో ఏపీ కేపిటల్ నిర్మాణ పనులు జరగనున్నాయి. అమరావతి అభివృద్ధికి రూ.11 వేల కోట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం- హడ్కో మధ్య ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ రుణానికి సంబంధించి తాజాగా సీఆర్డీఏతో హడ్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కుల్ కృష్ణ ఒప్పంద పత్రాలపై మంత్రి నారాయణ సమక్షంలో సంతకాలు చేశారు. ఈ ఉదయం ఢిల్లీ నుంచి అమరావతికి వచ్చిన ఆయన.. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణతో పాటు సీఆర్డీఏ అధికారులను కలిశారు. అన్ని స్థాయిల్లోనూ చర్చలు సఫలం కావడంతో ఒప్పందాన్ని ఆయన లాంఛనం చేశారు. దీంతో అమరావతి అభివృద్ధికి రూ. 11 వేల కోట్ల రుణం అందినట్లైంది. మరోవైపు ఏపీ రాజధానిని అభివృద్ధి చేసేందుకు



ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు సైతం ఇప్పటికే ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ రెండు బ్యాంకుల నుంచి రూ.15 వేల కోట్ల రుణం కూడా ప్రభుత్వానికి లభించింది. తాజాగా హడ్కో నుంచి రూ. 11 వేల కోట్ల నిధులు అందుబాటులోకి



రానున్నాయి. దీంతో రూ. 26 వేల కోట్లతో అమరావతి నిర్మాణ పనులను కూటమి సర్కార్ చేపట్టనుంది. ఇందులో భాగంగా కొన్ని పనులకు టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేసింది. నవ్యాంధ్ర కొత్త రాజధాని అమరావతి పనులు ఊపందుకోనున్నాయి.

# పదో తరగతి విద్యార్థులకు ఉచితబస్సులు


**• మంత్రి రాంప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన**



**అమరావతి, మార్చి16(నినాదం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు. పదో తరగతి పరీక్షల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు సైతం విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఉచితంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అరగంట ముందుగానే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకొని జయప్రదంగా పరీక్షలు రాయాలన్నారు. టెన్త్ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థుల వద్ద బస్ పాస్ లేకపోయినా.. వారి హాల్‌టికెట్ చూసి పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ఎక్కించుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. రేపటి(సోమవారం) నుంచి 6.15లక్షల మంది టెన్త్ పబ్లిక్ పరీక్షలు రాయబోతున్నారు.

### జనసేన పార్టీ కాదు..

# ఆంధ్ర మత సేనా పార్టీ..



**• వైఎస్ షర్మిల సంచలన ట్వీట్**

**అమరావతి, మార్చి16(నినాదం న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా మేల్కొని బీజేపీ మైకం నుంచి బయటికి రావాలని ఏపీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీరుపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆమె.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె.. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చేగువేరా , గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొదిలేశారని అన్నారు. ఇప్పుడు ఆయన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నారని వ్యాఖ్యానించారు. అంతేగాక జనసేనా పార్టీని "ఆంధ్ర మతసేనా" పార్టీగా మార్చారని దుయ్యబట్టారు. జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణమని మండిపడ్డారు. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్రరాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరమని అన్నారు. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కోండి.. బీజేపీ మైకం నుంచి బయట పడండి అని షర్మిల సూచించారు.

# 'తల్లికి వందనం'పై సీఎం కీలక ప్రకటన..

**అమరావతి, మార్చి16(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా దూసుకెళ్తుంది. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలను అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే.. ఏపీలో కీలకమైన పథకాలు రెండు ఉన్నాయి. ఒకటి అన్నదాత సుఖీభవ. రెండోది తల్లికి వందనం. ఈ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో అని రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రజలకు తీపీ కబురు అందింది. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించినట్లు తెలుస్తోంది. శనివారం సీఎం చంద్రబాబు తణుకులో గ్రామస్థులతో మాట్లాడినప్పుడు.. వాళ్లు తల్లికి వందనం గురించి అడగ్గా.. సీఎం స్పందించారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు తల్లికి వందనం పథకం పై రిలీఫ్ కలిగించే విషయం చెప్పారు. దీంతో మే నెలలో తల్లికి వందనం కార్యక్రమం ప్రారంభిస్తామని చెప్పారు. తాజాగా సీఎం చంద్రబాబు మే నెలలో విద్యార్థుల తల్లుల బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయని



స్పష్టంగా చెప్పారు. ఈ క్రమంలో మే నెలలో ప్రతి విద్యార్థికీ రూ.15,000 చొప్పున ఇచ్చే అవకాశం ఉంది. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి చదివే వారికి ఈ డబ్బులు ఇస్తారు. ఈ డబ్బును ఒకే దశలో ఇస్తారా? లేక 2 వాయిదాలుగా ఇస్తారా? అనే విషయంపై ఇంకా క్లారిటీ రాలేదు.

# గుండ్లకమ్మ వాగు పూడికతీయండి

**• సీపీఎం డిమాండ్**



**ఆత్మకూరు, మార్చి16 (నినాదం న్యూస్):** పట్టణంలో నంద్యాల రోడ్డు నుంచి దుద్యాల రోడ్డులోని భవనాసి వాగు వరకు ప్రవహించే గుండ్ల కమ్మ వాగులో పూడిక తీసి వరదల నుంచి పలు కాలనీలోని ప్రజలను కాపాడాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, శాఖ కార్యదర్శి ఏ.సురేంద్రలు సంబంధిత అధికారులను కోరారు. ఆదివారం పట్టణంలోని గరీబ్ నగర్ 19 వ వార్డులో సీపీఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర నాలుగో రోజు సందర్భంగా కాలనీలో సీపీఎం పార్టీ పట్టణ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో గుండ్లకమ్మ వాగు వెంబడి పలు కాలనీలో ప్రజలు అనేక సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారు. కానీ గుండ్లకమ్మ వాగులో పూడిక తీయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రకృతి వైపరీత్యం కన్నెర చేసినప్పుడు ఆ వాగు వెంబడి ఉన్న హుస్సేన్ సా నగర్, లక్ష్మీ నగర్, పద్మావతి నగర్, ఏకలవ్య నగర్, ఇంద్రానగర్, గరీబ్ నగర్ తదితర కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కంటితుడుపు చర్యగా చర్యలు చేపడతారు. తప్ప శాశ్వత పరిష్కారం చేసే వైపు అడుగులు వేసే ఎటువంటి పరిస్థితుల్లో లేరు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు గుండ్లకమ్మ వాగులో పూడిక తీసి పహరి గోడ నిర్మించి పట్టణంలోని పలు కాలనీలో ప్రజలను వరదల నుంచి కాపాడాలని వారు సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గుండ్లకమ్మ వాగు మొత్తం పూడిక తీసి ప్రహర గోడ నిర్మించి ప్రజలను అంటురోగాలు వరద బాధితుల నుంచి కాపాడాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్, వీరన్న, పి భాస్కర్, మహిళా సంఘం నాయకురాలు ఏ సువర్ణమ్మ, నాయకులు ఏ కిరణ్, శాలు, నబి, కాలనీ ప్రజలు శారద, లక్ష్మీదేవి, అమినాబి సువర్ణ, సులోచన, సువర్ణ మాలంబి, చంద్రకళ గౌస్, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### నీ భర్తను

## ఏడాదిలోపు చంపేస్తాం..

**• దస్తగిరి భార్యకు బెదిరింపులు**

**పులివెందుల, మార్చి16(నినాదం న్యూస్):** తన భర్తని ఏడాదిలోపు చంపేస్తామని ఇద్దరు మహిళలు బెదిరించినట్లు పులివెందుల నియోజకవర్గం తొండూరు పోలీసులకు దస్తగిరి భార్య షాబానా ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి వివేకానందారెడ్డి హత్య కేసులో దస్తగిరి అప్రూవర్‌గా మారిన విషయం తెలిసిందే. అయితే తనను ఇద్దరు వైసీపీ మహిళా కార్యకర్తలు బెదిరించారని దస్తగిరి భార్య షాబానా ఆరోపించారు. తొండూరు మండలం మల్యాలలో బంధువులు ఇంటికి వెళ్లిన సమయంలో తనతో ఉద్దేశ పూర్వంగా గొడవకు దిగడంతో పాటు దాడి చేశారని ఆమె వ్యాఖ్యానించారు. అంతేకాదు విషయం తెలుసుకుని తన వద్దకు వచ్చిన భర్త దస్తగిరిని సైతం ఇద్దరు మహిళలు బెదిరించారని షాబానా చెప్పారు. వివేకానందారెడ్డి హత్య కేసులో వైసీపీ నాయకులను ఇరికించే విధంగా సీబీఐకి సాక్ష్యం చెబితే దస్తగిరిని ఏడాదిలోపే నరికేస్తామని ఇద్దరు వైసీపీ మహిళా కార్యకర్తలు బెదిరించినట్లు ఫిర్యాదులో షాబానా పేర్కొన్నారు. తమపై దాడి చేసి వారితో పాటు ప్రేరేపించిన నాయకులను అరెస్ట్ చేయాలని షాబానా కోరారు. షాబానా ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు.

### దమ్ముంటే..

# నా కుర్చీ టచ్ చెయ్..

**• బాలినేనికి వెంకాయమ్మ సవాల్**



**ఒంగోలు, మార్చి16(నినాదం న్యూస్):** రాష్ట్ర మాజీ సీఎం జగన్‌పై పిఠాపురంలో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఒంగోలులో వైసీపీ ఖాళీ అయిందని, అలాగే ప్రకాశం జిల్లా జడ్పీ పదవిని కూడా పడగొడతానని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్యలపై ప్రకాశం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ స్పందించారు. బాలినేనికి సవాల్ విసిరారు. బాలినేనికి దమ్ముంటే తన కుర్చీని టచ్ చెయాలని ఛాలెంజ్ చేశారు. తన ప్రాణం ఉన్నంత వరకు పదవులు, అధికారం ఉన్న లేకపోయినా వైఎస్ జగన్ వెంటే నడుస్తానని ఆమె చెప్పారు. బూచేపల్లి కుటుంబం బాలినేని లాగా లంచాలు తీసుకొని, బెదిరించి బతికే కుటుంబం కాదని ప్రకాశం జిల్లా చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ స్పష్టం చేశారు. ఏ కారణంతో తన సీటును లాగేయాలనుకుంటున్నావో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. పార్టీలో నుంచి వెళ్లిపోయినా బాలినేనిపై ఒంగోలులో కొంతమంది వైసీపీ నేతలకు అభిమానం ఉండేదని, పిఠాపురం సభతో మొత్తం పోయిందని చెప్పారు. 2029లో రాష్ట్రంలో కచ్చితంగా జగనే గెలుస్తారని వెంకాయమ్మ ధీమా వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాల్లోని వైసీపీ జడ్పీటీసీలంతా జగన్ వెంటే నడుస్తారని వెంకాయమ్మ పేర్కొన్నారు.


# అక్కస్థానంలో సోదరుడు..

**• సీఎంవోకు ఫిర్యాదు చేసిన మంత్రులు**



**నంద్యాల, మార్చి16(నినాదం న్యూస్):** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోదరుడు భూమా విఖ్యాత్ రెడ్డి తీరు వివాదాస్పదంగా మారింది. ఆయనకు అధికారికంగా ఏ హెూదా లేకపోయినా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. అధికారులను ప్రశ్నించారు. ఇప్పుడు ఇదే చర్చనీయాంశమైంది. భూమా విఖ్యాత్ రెడ్డి ఆళ్లగడ్డకు చెందిన టీడీపీ నేత, భూమా అఖిల ప్రియ సోదరుడు మాత్రమే.. కానీ అధికారికంగా ఆయనకు ఎలాంటి అధికార పదవి లేదు. కానీ కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో తన సోదరి భూమా అఖిల ప్రియ స్థానంలో పాల్గొన్నారు. దీంతో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఫరూక్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార హెూదా లేకున్నా సమావేశానికి విఖ్యాత్ రెడ్డి పాల్గొనడాన్ని తప్పు బట్టారు. సీఎంవోకు ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరిస్తున్నారు. కాగా నంద్యాల కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మహమ్మద్ ఫరూఖ్, ఎమ్మెల్యేలు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, గౌరు చరితతో పాటు కలెక్టర్ రాజకుమారి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో పాటు టీడీపీ నేత విఖ్యాత్ రెడ్డి పాల్గొన్నారు. అయితే మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు వేదికపై కూర్చుని అధికారులను ప్రశ్నించారు. దీంతో విఖ్యాత్ రెడ్డి తీరుపై మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఫరూఖ్ తప్పుబట్టారు. ఎమ్మెల్యే సోదరుడు అయిన మాత్రాన అధికారులతో సమీక్షా సమావేశానికి ఎలా హాజరవుతారని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధి మాదిరిగా అధికారులను నిలదీయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ హెూదాలో విఖ్యాత్ రెడ్డి ఈ సమావేశానికి వచ్చారని అటు అధికారులపైనా ధ్వజమెత్తారు. అయితే విఖ్యాత్ రెడ్డిని తామేమీ ఆహ్వానించలేదని మంత్రులకు వివరించారు. దీంతో విఖ్యాత్ రెడ్డి ప్రోటోకాల్ పాటించకపోవడంపై సీరియస్ అయ్యారు. సీఎంవోకు ఫిర్యాదు చేశారు.

## ముగిసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల స్క్రీనింగ్ టెస్ట్..



**అమరావతి, మార్చి16 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల పోస్టులకు స్క్రీనింగ్ టెస్ట్ (కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ పరీక్ష) 13 జిల్లా కేంద్రాలలో నిర్వహించారు. మార్చి 6న ఒక ప్రకటనలో, కమిషన్ కార్యదర్శి ఐఎన్ మూర్తి మార్చి 10వ తేదీ నుంచి కమిషన్ వెబ్‌సైట్ https://psc.ap. gov.inలో హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటాయని తెలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర అటవీ శాఖలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఇవాళ(ఆదివారం) నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ ప్రశాంతంగా ముగిసిందని ఏపీపీఎస్సీ ప్రకటించింది. 70.85శాతం హాజరు నమోదైందని వెల్లడించింది. ఈ పరీక్ష కోసం 15,308 మంది దరఖాస్తు చేసుకోగా, 10,755 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపింది. 7,620 మంది పరీక్షకు హాజరైనట్లు పేర్కొంది.

## వాకర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేద వివాహానికి ఆర్థికసాయం



**చెన్నూర్ మార్చి 16 ( నినాదం న్యూస్ ):**
చెన్నూరు వాకర్స్ సొసైటీ సభ్యులు మండల కేంద్రంలోని నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించి తమ గొప్ప మనసు చాటుకున్నారు. మండలానికి చెందిన పోషం కూతురు వివాహ ఖర్చుల నిమిత్తం సభ్యులందరూ రూ.15,350 కలిసి పోగు చేసి గౌ. అధ్యక్షుడు రామయ్య చేతుల మీదుగా అందజేశారు. అధ్యక్షుడు రామస్వామి, చందర్, ఖలీల్, జగదీష్, సురేష్, మహేష్ పాల్గొన్నారు.

## సృష్టి స్కూల్ విద్యార్థులు.. ప్రతిభ



మంచిర్యాల ప్రతినిధి, మార్చి 16(నినాదం న్యూస్): కాగజ్ నగర్ లో 5వ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే, కుంపు ఛాంపియన్షిప్ - 2025 పోటీలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ కు చెందిన సృష్టి స్కూల్ కి చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు.ప్రథమ స్థానం పీ. సాయి నిషిత్ ద్వితీయ స్థానం డి. సాయి రిత్విక్ డి. సహస్ర తృతీయ స్థానం ఏ. ధావన్ టీ. ఆశ్రిత్ కుమార్ బహుమతులు సాధించారు. దీంతో ఈ విద్యార్థులను సృష్టి స్కూల్ కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్, కరాటే మాస్టర్ పోచంపల్లి వెంకటేష్ అభినందించారు.

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### - 4 ట్రాక్టర్లను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**చెన్నూరు మార్చి 16(నినాదం న్యూస్):** జైపూర్ మండలంలోని రామారావు పేట గోదావరి నది నుంచి కొన్ని రోజులుగా యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది ఎన్నిసార్లు పట్టుబడిన ఆగాను ఇసుక అక్రమ రవాణా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయమైన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లు ఉపేందర్, లచ్చన్న మరియు సిబ్బంది తో కలిసి శనివారం రాత్రి దాడి చేశామని పేర్కొన్నారు. అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న 04 ట్రాక్టర్లు, 04గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

## వికసిత్ భారత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు




**సూర్యాపేట ప్రతినిధి మార్చి 16 ( నినాదం న్యూస్) :**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.వి .వెంకటేశులు తెలిపారు. ఆదివారం కళాశాల లో నెహ్రూ యువ కేంద్ర ఆఫీసర్ ప్రవీణ్ సింగ్ తో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వికసిత్ భారత్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 16 (నినాదం న్యూస్) :**
వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21 వ తేదీన పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ కార్యక్రమానికి సంబంధించిన పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులు ఆమోదించబడిన భాషలో ఒక నిమిషం పాటు వీడియోను తీసి అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. భారతదేశ భవిష్యత్తులో యువత కీలకమని అన్నారు.

## పరిశ్రమలో పనిచేసే కార్మికుడి ఆత్మహత్య



**చౌటుప్పల్, మార్చి 15 (నినాదం న్యూస్):**
చౌటుప్పల్ మండలంలోని బొర్రొలగూడెం రఫీజాన్ మెటల్ ఇండ్రస్టీస్‌లో పనిచే స్తున్న ఓ కార్మికుడు ఆత్మ హత్య చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన కాజల్ పహారియా(24) మెటల్ ఇండ్రస్టీస్‌లో పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి రాత్రి షిఫ్ట్ సమయంలో కాజల్ పహరియా రాత్రి 8:00 గంటలకు గది నుండి బయటకు వెళ్లి ఆదివారం ఉదయం 5:30 గంటలకు తిరిగి వచ్చాడు. తనతో పనిచేసే సూర్యకు తాను బాత్రూమ్‌కి వెళ్తున్నానని చెప్పి వెళ్లిపోయాడు. తరువాత కాజల్ పహరియా ప్లాస్టిక్ వైర్‌తో బహిరంగ ప్రదేశంలో చెట్టుకు ఉరి వేసుకున్నాడు. పరిశ్రమ సూపర్‌వైజర్ ఎజాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం








**-ఆరు వేల మందికి వైద్య పరీక్షలు**

**-నా రాజకీయ వారసుడు జిల్లెల ఆదిత్య రెడ్డి**

**-మా అన్నయ్య నాకు స్ఫూర్తి ప్రదాత**

**-క్రమశిక్షణకు మారుపేరు దివంగత డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి**

**-వనపర్తి నియోజకవర్గంలో పేదల డాక్టర్ గా గుర్తింపు**

**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (నినాదం న్యూస్)** పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి పేదల డాక్టర్ గా పేరు సంపాదించిన మా అన్నయ్య దివంగత డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి నాకు ఆదర్శమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం (నేషనల్ హెల్త్ కేర్ (ప్రొఫెషనల్ హెడ్) జిల్లెల ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెల మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఉచితం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 15 విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొనగా గోపాల్ పేట్, రేవల్లి, ఏదుల, వనపర్తి పట్టణం, వనపర్తి మండలం నుండి ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు ఆరు వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ మండలంలోని జయన్న తిరుమలాపూర్ లో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన మేము చదువుకొని నిస్వార్థంతో నేటి రాజకీయ వైద్య రంగాల్లో ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ వైద్య శిబిరానికి ఎన్ఎండిసి గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల బస్సును ఇక్కడికి తీసుకురావడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియలో తన పాత్ర చాలా కీలకమైందని వారు గుర్తు చేశారు. వనపర్తి ని జిల్లా చేయడానికి వనపర్తిలో నిరాహార దీక్ష చేయడంతోనే వనపర్తిని జిల్లాగా ప్రకటించారని ఈ వేదిక ద్వారా ప్రజలకు గుర్తు చేశారు. నా 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, ఎంతో అభివృద్ధి చేశానని ఆయన ప్రజలకు వివరించారు. నా రాజకీయ అనుభవాన్ని రాబోవు కాలంలో నా కుమారుడు జిల్లెల ఆదిత్య రెడ్డి రాజకీయ బాధ్యతలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఉపయోగిస్తానని వారు అన్నారు. వనపర్తిలో జరిగిన సభలో నియోజకవర్గంలోని 19 గ్రామాల ప్రజలకు నాలుగు వేల ఎకరాల సాగునీరు అందించేందుకు ఉపయోగపడే కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు పేదల డాక్టర్ దివంగత జిల్లెల మాధవరెడ్డి పేరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం ఎంతో గర్వకారణం ఉందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ఎస్వీఎస్ ఆసుపత్రి సిబ్బందికి, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బందికి, వనపర్తి ప్రైవేట్ డాక్టర్స్, వనపర్తి జిల్లా కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎన్.సి.సి వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవస్తు ఫౌండేషన్ అధినేత, ఎస్పీ మధుకర్ స్వామి, డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డాక్టర్ అనురాగ్ రెడ్డి, డాక్టర్ శిల్పారెడ్డి, తాహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ జానకిరామ్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, జోగు శాంతన్న, రాజేశ్వర్ రెడ్డి, గుంటి శేఖర్, తిరుపతి రెడ్డి, నాగన్న గౌడ్, లక్ష్మణ్, బాలకృష్ణ నాయుడు, బాలకృష్ణమ్మ నాయుడు, ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు







## చంద్రఘడ్ కోట దేవాలయ చరిత్రను వెలికి తీస్తాం





**-రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (నినాదం న్యూస్)** పురావస్తు శాఖ ద్వారా అధ్యయనం జరిపించి వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయ ప్రాచుర్యాన్ని, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఆదివారం వనపర్తి జిల్లా అమరచింత మండల పరిధిలోని చంద్రగడ్ గ్రామంలో ఉన్న చంద్రగడ్ కోటను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి సందర్శించారు. చంద్రగడ్ కోటపై ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పురావస్తు శాఖ ద్వారా అధ్యయనం జరిపించి వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయ ప్రాచుర్యాన్ని, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చంద్రగడ్ కోట వద్దా మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రూ.25 లక్షలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోట ఇప్పటికే చెక్కు చెదరకుండా కనిపిస్తోందని, ఇందుకు సంబంధించిన చరిత్రను పూర్తిస్థాయిలో పురావస్తు శాఖ ద్వారా వెలికి తీసిన అనంతరం మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చరిత్రలోనే తొలిసారి చంద్రగడ్ కోటను సందర్శించి శివుడిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు అని కొనియాడారు. చంద్రగడ్ కోట ప్రచుర్యాన్ని వెలికి తీయడమే కాకుండా ఇక్కడ అభివృద్ధి చేయాలని మంత్రికి విన్నవించారు.

**-ఆత్మకూర్ చర్ల పరమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి**

ఆత్మకూరు మండల కేంద్రంలోని చర్ల పరమేశ్వర స్వామి దేవాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి దర్శించుకున్నారు. పరమేశ్వర స్వామి ఆలయంతో పాటు, చెరువు కట్టపై అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించగా ఆలయ అభివృద్ధికి ఏమేం కావాలో అన్నీ సమగ్రంగా ప్రతిపాదనలు పంపిస్తే వాటన్నిటిని నెరవేర్చి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.





## దేశం గర్వపడేలా క్రీడల్లో రాణించాలి





**-క్రీడాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్ మార్చి 16:** దేశం మొత్తం గర్వించేలా క్రీడల్లో రాణించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హుజురాబాద్ లోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో ప్రారంభమైన జిల్లా స్థాయి హాకీ పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్రీడాకారులు క్రీడలను ఆడడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. శారీరక ఉల్లాసం తో పాటు మానసికంగా కూడా చాలా దృఢంగా తయారవుతారని అన్నారు. క్రీడలు, క్రీడాకారులు అంటే తనకెంతో ఇష్టమని, గతంలో తాను కూడా ఇండియా టీంలో క్రికెట్ ఆడానని గుర్తు చేశారు. హుజురాబాద్ లో హాకీ ఆడి చాలామంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో కూడా రాణించారని గుర్తు చేశారు. అలాగే హాకీలో దేశం తరపున ఆడి హుజురాబాద్ కు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగా హుజురాబాద్లో కూడా మంచి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పుడు 10 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశారని అన్నారు. హుజురాబాద్ లో ఒక అద్భుతమైన స్టేడియం నిర్మించాలనుకుని మొదలయ్యే సమయానికి ఎన్నికలు వచ్చాయని అన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారగానే కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ స్టేడియాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాల్సింది ఉండగా స్టేడియం కోసం వచ్చిన నిధులను ఆపి ఇక్కడి క్రీడాకారులను అవమానపరిచిందన్నారు. వెంటనే హుజురాబాద్ స్టేడియం కోసం గతంలో కేటాయించిన 10 కోట్ల నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి క్రీడాకారులపై ప్రేమ ఉంటే వెంటనే 10 కోట్ల నిధులతో స్టేడియాన్ని నిర్మించి క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రణవ్, మున్సిపల్ కౌన్సిలర్ల , మరియు,టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మెన్ లుగా శంకర్, నరేష్



**ఇబ్రహీంపట్నం మార్చి (16):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో రామాలయం ఆవరణంలో ఆదివారం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ లుగా జాన శంకర్, తేలు నరేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో నూతనంగా గ్రామ పెద్ద మనుషులుగా ఎన్నికై, చైర్మన్ లను ఎన్నుకున్నారు. కాగా డబ్బా విడిసి చైర్మన్గా శంకర్ నరేష్ లు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన చైర్మన్ లను మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, గోపి రాజేందర్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్నికైన వారికి మాజీ సర్పంచ్ నర్సయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మజా ఇవ్వనున్న టోర్నీ

**ముంబై,మార్చి16(నినాదం న్యూస్):** క్రికెట్‌లో మరో మజా గేమ్ ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకోవడంతో క్రికెట్ అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ఈ క్రమంలో ఐపిఎల్‌కు తెరలేవనుంది. అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ సీజన్ 2025కి మార్చి 22న ప్రారంభం కానుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్ తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. రహానె సారథిగా రావడంతో జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఇలా బరిలో ఉన్న పది జట్లలో కూడా ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉండడంతో మెగా టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపికయ్యారు. కొత్త కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడు తున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది.

- జిల్లాలో పెరిగిన ఉష్ణోగ్రతలు
- 40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు
- మార్చిలోనే ఇలా ఉంటే...
- ఏప్రిల్ మే పరిస్థితి మరింత దారుణం

# భగ్గుమంటున్న భానుడు...

**కోదాడ,నినాదం:** భానుడు ప్రజలపై తన ప్రతాపాన్ని చూపుతున్నాడు .ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువయ్యాయి.వేడిగాలులు , ఉక్కపోతలు ముందుగానే షురూ అయ్యాయి . ఐదు రోజుల వ్యవధిలోనే జిల్లాలో పరిస్థితి మారిపోయింది .గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి . ప్రస్తుతం 40 డిగ్రీలుగా నమోదవుతుండడంతో జిల్లా వాసులు ఆందోళన చెందుతున్నారు . మండు వేసవికి ముందే జిల్లా వ్యాప్తంగా ఎండ తీవ్రత పెరిగింది . కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా 21 డిగ్రీలకు చేరాయి . ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్ , మే నెలల్లో ఉష్ణతాపం ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కపోత మొదలవ్వడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతల పెరుగుదలతో పల్లె , పట్టణాలకు చెందిన ప్రజలు ముందుగానే కూలర్లు , ఏసీలు కొనుగోలు చేస్తున్నారు .అటు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఇప్పటి నుంచే ఇళ్లలో విద్యుత్ వాడకం పెరిగింది .

**జిల్లావ్యాప్తంగా నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు**

జిల్లా కేంద్రంలో ఉష్ణోగ్రతల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో జిల్లాలోని మండలాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే.. అత్యధికంగా మద్దిరాలలో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదేవిధంగా తిరుమలగిరి మండలంలో 40.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మోతెలో 40.6, పెన్పహాడ్లో 40.5, మెల్లచెర్వులో 40.3, హుజూర్నగర్‌లో 40.0, మట్టంపల్లిలో 39.7, కోదాడలో 39.7, చివ్వెంలలో 39.6, నూతనకల్ 39.6లో, మునగాలలో 39.5, చింతలపాలెంలో 39.5, మట్టంపల్లిలో 39.5, చిల్కూరు మండలంలో 39.4, అత్మకూర్‌లో 39.3, పాలకీడులో 39.2, తుంగతుర్తిలో 38.9. గరిడేపల్లిలో 38.8, సూర్యాపేటలో 38.6, మోతెలో 38.5, నాగారంలో 38.2, నేరేడు చర్లలో 37.9, అనంతగిరిలో 37.7, జాజిరెడ్డి గూడెంలో 37.6, అత్యల్పంగా గరిడేపల్లి మండలంలో 34.5 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ సరైన ఫలితాలు రాక అటవీ శాతం తగ్గి ఎండలు పెరుగుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో అటవీ శాతం 5.88 శాతం కూడా లేకపోవడం గమనార్హం. దీంతో పర్యావరణ విపత్తులు తలెత్తుతున్నాయి. అదే విధంగా వర్షపాతం తగ్గి భూగర్భంలో జలాలు పడిపోతున్నాయి. ఇదిగాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం విస్తరించడంతో సూర్యుడి కిరణాలు భూమిని చేరకుండా సిసి రోడ్లకు చేరుకున్న వేడి భూమిలోకి వెళ్లకపోవడంతో ఉష్ణోగ్రత పెరుగుతుంది. గతంలో మట్టి రోడ్లు ఉండేవి. అందుకనుగుణంగా వర్షం పడగానే వర్షపు నీరు మట్టిలోకి ఇంకి చల్లగా ఉండేది. కానీ నేటి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది.

**ఏసీల వాడకంతో పెరుగుతున్న విద్యుత్ వినియోగం**

జిల్లాలోని పట్టణ ప్రాంతాలైన సూర్యాపేట, కోదాడ ,హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరిలో అత్యధికంగా ఏసీలు వినియోగిస్తున్నారు. స్తోమత కలిగిన వారు ఏసీలు పెట్టడంతో కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఎండలు మండి పోతుండడంతో జనం ఉదయం నుండి బయటకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో పట్టణాల్లోని ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. వ్యాపార సంస్థలన్నీ ప్రజలు లేక బోసిపోతున్నాయి. ఆత్యవసర పనులపై బయటికి వెళ్లితే అందుకు అనుగుణంగా రక్షణ దుస్తులు ధరించాలని వైద్యులు పేర్కొంటున్నారు. అదేవిధంగా వడదెబ్బ తలగకుండా అప్పుడప్పుడు ఓఆర్ఎస్ పాకెట్ల పొడిని నీటిలో కలుపుకుని తాగాలని సూచిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మార్చి నెలలోనే మండు తుండటంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఎక్కువ సేపు ఉండకపోవడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

**గత ఏడాది గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు...**

గతేడాది 49 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి . ప్రస్తుత ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువ కావడంతో మండు వేసవిలో 50 డిగ్రీల వరకు చేరే అవకాశాలున్నాయని పలువురు అంటున్నారు శీతల పానీయాల దుకాణాలు ప్రధాన కూడళ్లలో విరివిగా వెలుస్తున్నాయి . పలువురు వ్యాపారులు ఇప్పటికే కొబ్బరి బోండా లు , జ్యూస్ పాయింట్లు , పుచ్చకాయలు , చెరుకు రసాలు , పండ్ల రసాలు , సోడాలు వంటి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు . మరి కొందరు మార్కెట్లో కూలర్లు , ఫ్రిజ్లు , ఏసీల కొనుగోళ్లు మొదలుపెట్టారు . గతేడాదితో పోలిస్తే ఈసారి కొను గోళ్లు కొంత ఆశాజనకంగా ఉండొచ్చని దుకాణదారులు అంటున్నారు . అల్పాదాయ వర్గాల వారంతా కూలర్ల వైపు మొగ్గుచూపుతున్నారు . స్థానికంగా తయారయ్యే కూలర్లు రూ .2 వేల నుంచి మోడళ్లను బట్టి రూ .8 వేల వరకు అందుబాటులో ఉన్నాయి . పలు కంపెనీలు తయారు చేసిన రిఫ్రిజిరే టర్లు వివిధ రకాల మోడళ్లలో అందుబాటులో ఉన్నాయి . ఆయా కంపెనీని బట్టి వీటి ధర ఉంది . గతేడాదితో పోలిస్తే ఈ సారి కొంత ముందుగానే అమ్మకాలు ప్రారంభమయ్యాయని షాపులు యజమానులు చెపుతున్నారు .అటు ప్రజలు సైతం ఎండ తీవ్రతను తట్టుకోలేక శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు . ఎండలు పెరుగుతుండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు .



**నిరుపయోగంగా చేతిపంపులు**

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రజల అవసరాల దృష్ట్యా ప్రతి ఇండ్లకు నల్లాల ద్వారా నీటిని పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ కొత్త ఇంటికి నీటిని అందించాలని లక్ష్యం బాగున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో వాటర్ ట్యాంకర్ ద్వారా వచ్చే నీరు ఒక్కొక్కసారి పైపులు పగిలినప్పుడు మోటార్లు కాలినప్పుడు పది పదిహేను రోజుల వరకు ప్రజల ఇండ్లకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడతారు. గ్రామపంచాయతీ పాలకవర్గానికి తెలియజేసిన వారు నిర్లక్ష్య ధోరణితో నిత్యం నీటి సమస్యలతో గ్రామాలలో ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నల్లాల వ్యవస్థతోపాటు చేతిపంపులు కూడా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటే , పైపులు పగిలినప్పుడు ,మోటార్లు కాలినప్పుడు ప్రజలు చేతిపంపులు ఉపయోగించుకుంటే నీటి తీవ్రత అనేది గ్రామీణ ప్రాంతాలలో అంతగా కనిపించదు. నల్లాలవ్యవస్థ లేనప్పుడు ప్రతి వీధిలో చేతి పంపును అధికారులు ఏర్పాటు చేశారు. మనిషి నీటి దాహార్తిని తీర్చడం లో చేతిపంపులు పాత్ర చాలా కీలకం అని చెప్పుకోవాలి. చేతిపంపులు ఉపయోగం ఎంతగా ఉండేది అంటే అడవి ప్రాంతాల్లో కి వెళ్ళినప్పుడు , ఏదైనా రోడ్డు మార్గం గుండా ప్రయాణం చేసినప్పుడు మనకు అక్కడ అక్కడ దాహార్తిని తీర్చేందుకు చేతిపంపులు కనిపిస్తూ ఉంటాయి.




మనిషి జీవన ఆధారంలో అతి ముఖ్యమైన చేతిపంపులు ప్రస్తుతం పాలకుల నిర్లక్ష్యం కారణంగా పల్లెలలో చేతిపంపులు కనపడకుండా

**అనేక గ్రామాల దాహార్తిని తీర్చిన అనురాగ్ కాలేజీ చేతి పంపు...**

మండల కేంద్రంలోని అనురాగ్ కాలేజీ సమీపంలో ఏర్పాటుచేసిన చేతి పంపు ఖానాపురం ,అనంతగిరి, అజ్మీర తండాతోపాటు, అనంతగిరి మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్తూ ఉండే వాహనదారులకు దాహార్తిని తీర్చేది. ఆ నీరు స్వచ్ఛంగా తీయగా ఉండడంతో వివిధ గ్రామాల ప్రజలు నిత్యం నీటిని తీసుకెళ్ళేవారు. చిన్న సమస్య వచ్చి చేతిపంపు ఆగిపోవడంతో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం పూర్తిగా వాడుకలోకి లేకుండా పోయింది.

## ట్రాఫిక్ కానిస్టేబుల్ నిజాయితీకి సలాం



**శేరిలింగంపల్లి జోన్ నినాదం:** మియాపూర్‌లో నివాసముంటున్న మధుసూదన్ రావు వృత్తిరీత్యా స్వర్ణకారుడు పలు బంగారం షాపులు కు ఆభరణాలు తయారు చేస్తుంటాడు వారి దగ్గర నుంచి అడ్వాన్స్ పేమెంట్ తీసుకొని వస్తున్న సమయంలో ఒక షాపు దగ్గర తన మొబైల్ ఫోన్ మర్చిపోయాడు. మియాపూర్ ఆల్విన్ చౌరస్తా దగ్గరకు వచ్చిన తర్వాత మొబైల్ ఫోన్ లేదని గ్రహించిన మధుసూదన్ రావు హడావిడిగా తిరిగి వెళుతున్న సమయంలో తన దగ్గర ఉన్న ఒక లక్షా 50 వేల రూపాయలు బ్యాగ్ ను పోగొట్టుకున్నడు అయితే తిరిగి మొబైల్ తీసుకున్న తర్వాత చేతిలో బ్యాగు లేకపోవడంతో కంగారు పడ్డ మధుసూదన్ రావు వెతుక్కుంటూ వచ్చి ఆల్విన్ కాలనీ చౌరస్తా దగ్గర ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజేష్ ను అడిగాడు. అప్పటికే చౌరస్తా దగ్గర పడి ఉన్న బ్యాగ్ ను తీసి దాచిన రాజేష్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఉందని అక్కడకి తీసుకెళ్లి తన బ్యాగును సీఐ ప్రశాంత్ ఎస్సై నవీన్ కుమార్ ద్వారా తన బ్యాగును అందించారు. దీంతో తన నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజేష్ ను సిఐ ప్రశాంత్ అభినందించారు. అలాగే ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజేష్ కు మరియు సిఐ ప్రశాంత్ ఎస్ఐ నవీన్ కుమార్ మధుసూదన్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనాధ పిల్లలకు అన్నదానం పండ్ల పంపిణీ




**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్)** హుజురాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, ప్రముఖ వ్యాపారి వర్ధినేని రవీందర్రావు సోదరుడు (అన్న) వర్ధినేని లింగారావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం జమ్మికుంటలోని స్పందన అనాధ శరణాలయంలో రవీందర్ రావు - లక్ష్మీ దంపతులు సుమారు 50 మంది పిల్లలకు అన్నదానం నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు. శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన వర్ధినేని లింగారావు ఏడాదిక మృతిచెందగా నేడు ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని ఆయన సోదరుడు రవీందర్ రావు -లక్ష్మి దంపతులు అనాధ పిల్లలకు స్వయంగా వడ్డించి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి లింగారావు రైతుగా ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. తమలాగే ఎవరైనా దాతలు స్పందన ఆర్ఫాన్ సేవా సొసైటీకి చేయుతను అందించాలని ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త రవీందర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, సేవా సంస్థ నిర్వాహకులు, అనాధ బాలలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం

### అడుగడుగునా నిరసనలు, ర్యాలీలు



**కుత్బుల్లాపూర్, మార్చ్ 16 (నినాదం న్యూస్)** తెలంగాణ పిసిసి మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాలతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత రెడ్డి సూచనల మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనిచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు నిరసిస్తూ వర్గంలో అడుగడుగునా నిరసనలు ర్యాలీలు నిర్వహించారు. నియోజకవర్గంలోని జంట సర్కిల్లో 8 డివిజన్లు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు ప్రాంతాలు దుండిగల్ కొంపల్లి మున్సిపాలిటీలలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. అసెంబ్లీ స్పీకర్ పై అగౌరవంగా మాట్లాడడం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకు నిదర్శనమని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాప్రతినిధులందరూ అసెంబ్లీ సమావేశాలలో విజ్ఞతతో మాట్లాడాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ గీత వనజాక్షి, అభినందనల వెల్లువ



**చేవెళ్ల మార్చి16(నినాదం న్యూస్):** అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏ జి పి ) నియామకమైన పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ అడ్వకేట్ గీత వనజాక్షికి అభినందనలు వెలువత్తాయి. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం సురంగల్ యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి జవాజీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందించడమే కాకుండా ప్రజా సేవలో కూడ రాణిస్తున్న పేదల పక్షపాతి లిఅడ్వకేట్ గీత వనజాక్షిలి గారిని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించడం చాలా సంతోషం అని అన్నారు. గత 20 సంవత్సరాలనుండి ఎన్నో వ్యయప్రయాసాలను మొక్కవోని ధైర్యంతో ఎదురుకుంటూ తన వృత్తికే వన్నె తెస్తున్న గీత అక్క గారు మహిళా లోకానికే ఆదర్శం అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో సోమ గోపాల్ యాదవ్, నోముల శేఖర్ యాదవ్, నాగిరెడ్డిగూడెం చంటి మాదిగ, పెద్దమంగలారం యాదగిరి జంగం, కనకమామిడి సందీప్, సురంగల్ సత్యం కర్రోళ్ల తరితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ధర్నా

**చేవెళ్ల మార్చి 16 (నినాదం న్యూస్):** బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ పదవి గౌరవపదమైనదని, అన్ని పార్టీల సభ్యుల మధ్య సమాన ప్రాతినిధ్యం వహిస్తూ సామరస్యంను కాపాడగలిగే నిష్పక్ష స్థానం, నిండు శాసనసభ సాక్షిగా స్పీకర్ పై అగౌరవప్రదమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు నాటి నుంచి దళిత ప్రజా ప్రతినిధులను అగౌరపరుస్తూ మాట్లాడడం సరైనది కాదని మండపడ్డారు. అసెంబ్లీలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడడం సభ మర్యాదను అగౌరవపరిచే విధంగా సభా నియమాలను మర్యాదను తుంగల తొక్కారని అన్నారు.ఈ కార్యక్రమం లో పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి డీసీసీ ఉపాధ్యక్షుడు అగిరెడ్డి పీసీసీ ఛాంపియన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ ప్రతాప రెడ్డి పీసీసీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్ .

## రైల్వే వివాదంపై ఎంపీ ఈటెల రాజేందర్‌కు తెలిపిన కార్పొరేటర్



**అల్వాల్, మార్చి 16 (నినాదం న్యూస్)** రైల్వే వివాదాలపై మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, రాజీవ్ గాంధీ నగర్ వాసులతో కలిసి ఎం. పి శ్రీ ఈటల రాజేందర్ గారిని కలిశారు.ఈ సందర్భంగా రాజీవగాంధీ నగర్, బజరంగ్ స్టోర్స్ వద్ద వేసిన రోడ్లు, బాక్స్ డ్రైన్ పై ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా రైల్వే వివాదల్లో ఉన్న రాజీవ్ గాంధీనగర్‌కు అండగా ఉండాలని కోరగా, వెంటనే సదరు రైల్వే అధికారులతో ఎం. పి ఈటెల రాజేందర్ మాట్లాడారు.తప్పకుండ రాజీవగాంధీనగర్‌కు అండగా ఉంటామని తెలిపారని అన్నారు.మల్కాజిగిరి ప్రాంతంలోని కాలనీలకు పలు పవరబోర్లకు నిధులు ఇస్తానని హామీ ఇచ్చారని కార్పొరేటర్ శ్రావణ్ విలేకరులతో తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ వాసులు యాకుబ్రెడ్డి, ప్రదీప్, మహేందర్, మౌనిష్, ఇంటియజ్, పవన్, అశోక్, చారీ, నాని, చెన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బలరాం నాయక్‌కు ఘన సన్మానం

**మహేశ్వరం, మార్చి 16 (నినాదం న్యూస్)**



మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్‌కు హైదరాబాద్ హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ బాబు మర్యాదపూర్వకంగా కలి సి పుష్పగుచ్ఛం అందజేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయ కులు అభిమానులు స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు అభినందనలు



**మహేశ్వరం, మార్చి 16 ( నినాదం న్యూస్)** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు హైదరాబాద్ హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ బాబు, ఏ సి టి ఓ రవీందర్ నాయక్, మూలార్ ఎంపీడీవో ఉద్యోగులు బంజారా నాయకులు మర్యాద కూడా కలిసి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేసి పంచుతూ పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్చకుండా చర్యలు తీసుకోండి

### కేంద్రమంత్రి బండి సంజయ్‌కి కరీంనగర్ ఆర్యవైశ్య నేతల విజ్ఞప్తి



**కరీంనగర్, (నినాదం న్యూస్)** కరీంనగర్ పట్టణంలో ఆదివారం రోజున పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఆర్యవైశ్య నేతలు పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్చకుండా తగిన చర్యలు చేపట్టా లని విజ్ఞప్తి చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు జయంతిని పుర స్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ, మాజీ అధ్యక్షులు బుస్స శ్రీనివాస్, పట్టణ సంఘం అధ్యక్షుడు నగునూరిరాజేందర్, ఉపాధ్యక్షులు కొడిత్యాల సురేష్ ,సంతోష్, జనరల్ సెక్రటరీ పెద్ది వేణుగోపాల్ , కోశాధికారి సుద్దాల వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయికృష్ణ , కరీంనగర్ ఆర్యవైశ్య ప్రముఖులు ,సేవ కేంద్రం డైరెక్టర్లు, అభ్యుదయ సంఘం, వాసవి క్లబ్ ప్రతినిధులు ఏ వి మల్లికార్జున్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పల రామేశం,కొంజర్ల శ్రీకాంత్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయి కృష్ణ, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయి కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికాంటి భాగ్యలక్ష్మి, గుండా చంద్రమౌళి, తోడుపునూరి రాకేష్, కొందూరి సత్యనారా యణ, దొంతుల మనోహర్, సుర శ్రీనివాస్, పైడా శ్రీనివాస్, నలుమాచు విజయ్, పెద్ది శ్రీనివాస్, రాచామల్ల భద్రయ్య, గర్రెపల్లి శ్రీకాంత్, కేశెట్టి మహేష్, కాచం మహేష్, తోడుపునూరి హరి, అలెంకి సంతోష్, మెహెర్, అమరేందర్, కన్న సాయి, సూరజ్, రాహుల్, రామిడి శ్రీధర్, రేగురి మారుతి, పుల్లూరి అశోక్, కైలాస నవీన్, పబ్బ జ్యోతి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు..

## కెటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు దహనం



**కరీంనగర్, (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచి తంగా, అమర్యాదగా, అవమానపరిచే విధం గా ప్రవర్తిస్తు న్నందున పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అహంకారంగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు ఇందిరాచౌక్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంటగలిపారని గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని ఆనాడు సిరిసిల్ల నియోజక వర్గం నేరెళ్ల గ్రామ దళిత కుటుంబానికి చెందిన వారు ఇసుక లారీల టైర్ల కింద పడి మరణించితే ఆకుటుంబాలను పరామర్శించడానికి ఆనాడు పోలీసుల ద్వారా థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బందులకు గురి చేసిన దళిత కుటుంబాలను పరామర్శించడానికి మీరా కుమార్ నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళిత నాయకున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా అనేక రకాలుగా దళితుల పట్ల బిఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా వారి దిష్టి బొమ్మలు దహనం చేశామని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు ఆకారపు భాస్కర్ రెడ్డి,కర్ర రాజశేఖర్, గడ్డం విలాస్ రెడ్డి,సమద్ నవాబ్,దండి రవీందర్, గంట శ్రీనివాస్,మేకల నర్సయ్య ముక్క భాస్కర్,బొబ్బిలి విక్టర్,కుర్ర పోచయ్య, ఆస్తపురం రమేష్,షభానా మహమ్మద్,జిడి రమేష్, జ్యోతిరెడ్డి,నెల్లి నరేష్,ఊరడి లత, రజితా రెడ్డి, మహాలక్ష్మి,సలీమొద్దిన్,కీర్తి కుమార్, జూపాక సుదర్శన్,అనిల్ కుమార్, వాడి వెంకట్ రెడ్డి,ఉప్పరి అజయ్,మాసుం ఖాన్, బషీర్ మహమ్మద్ భారీ, నదీం, ఖలీల్, జమీల్, లక్ష్మణ్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో యమపాశాలు

- రైతుల ప్రాణాలకు ముప్పుగా, వేలాడుతున్న కరెంటు తీగలు.
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు.
- తమ ఆవేదన వ్యక్తం చేసిన పొద్దుటూరు గ్రామ రైతులు





**చేవెళ్ల మార్చ్ 16 (నినాదం న్యూస్):** రైతుల పొలాల్లో యమ పాశాలు గా కరెం టు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో 651 సర్వే నెంబర్, పంట పొలాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీగలు నేలపై పడిపోతుండటంతో రైతులు, కూలీలు తమ పొలాల్లో పని చేయడానికే భయపడుతున్నారని రైతులు తమ బాధను వెళ్ళగకుతున్నారు. ఆదివారం తీగలు ఒకదానిపై ఒకటి పడటంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించిందని వెంటనే స్పందించి మంటలు ఆర్పి వేశామనిఅన్నారు.పాత విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయి. తుపానులు, గాలుల వల్ల తీగలు ఊగిపోతున్నాయి. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే రైతుల ప్రాణాలకు భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందిని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రాధేయ పడుతున్నారు.

**రైతుల ఆవేదన..**

వేలాడుతున్న తీగలను వెంటనే మరమ్మతులు చేయించి పాత స్తంభాలను కొత్త వాటితో మార్చి ఈ ప్రమాదకర పరిస్థితిని నియంత్రించాలని అంటున్నారు.విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ విభాగం, గ్రామ పంచాయతీ, జిల్లా కలెక్టర్ గారు దయచేసి ఈ సమస్యను పట్టించుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు రాములు, మల్లారెడ్డి, ముకుంద్ రెడ్డి వేడుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### •మాజీ కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్



**జవహర్‌నగర్, మార్చి 16 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిటీ వరమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చంద్రపురి కాలనీలో నివాసముంటున్న వెంకటలక్ష్మి (బిక్షపతి) అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.21 500 రూపాయలు మంజూరైనవి. చెక్కును మాజీ కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ వెంకటలక్ష్మి ఇంటికి వెళ్లి పరామర్శించి చెక్కు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి పేదల పాలిటి వరమని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందని సీఎం సహాయ నిధి ద్వారా అనేకమంది పేద ప్రజలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగప డుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని 6 గ్యారంటీ పథకాలను అమలుపరిచి తీరుతామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని సమాజం బాగుంటేనే ప్రాంతము రాష్ట్రము దేశం బాగుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక చంద్రపురి కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేతో దళిత సంఘాల నాయకులు భేటీ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి16(నినాదం న్యూస్):** దళిత సంఘాల జేఏసీ నాయకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆయన నివాసంలో కలిసారు. దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్ ఎన్నికవ్వడం అభినంద నీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన జేఏసీ నాయకులను శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎస్ నాయకులు నల్ల రాధాకృష్ణ , బిఆర్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, పొరపాక అంజి కొమ్మ గళ్ళ వెంకటేష్ దాసరి కర్ణ సంతోష్ మహేష్ అశోక్ కుమార్ సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కాప్రా, మార్చి 16 (నినాదం న్యూస్):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు ఏకవచనంతో దూషించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆదివారం ఈసీఐఎల్ చౌరస్తాలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్గం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డిల ఆదేశం మేరకు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చర్లపల్లి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావును వ్యక్తిగత దూషణలకు పాల్పడిన జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ విధించడం సమంజసమేనని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి వైఖరి మొగుడిని కొట్టి మొగుసాలకు ఎక్కినట్లు ఉందని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను ఏకవచనంతో దూషించడమే కాకుండా ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు బయటకు వచ్చి ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొజ్జ రాఘవరెడ్డి, కె. సీతారాం రెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ది నాగరాజు గుప్తా, ఆల్లూరయ్య, పత్తి కుమార్, కాసుల పోశయ్య గౌడ్, మొసలి శ్రీనివాస్ రెడ్డి, పడమటి మల్లారెడ్డి, గోపాల్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ముదిగొండ లింగస్వామి, నాగశేషు, జి. సత్యనారాయణ, తెలంగాణ ఓబీసీ సెల్ స్టేట్ కన్వీనర్ పాతకోటి రామలింగం, డివిజన్ నాయకులు పెద్ది శీను, సింగం కిరణ్ సందీప్ గౌడ్, అనిల్ కుమార్, మామిడి శీను, ఎస్ఎం. సాహెబ్, ఎస్కే సలీం, దుబాయ్ రావు, పీరా అల్లాబక్షి, రైమదుల్లా, దుబాయ్ రావు, రాణి, శ్రీకాంత్, రెడ్డి, భూపాల్ రెడ్డి, భవాని, లింగం, కిషోర్, కరీమ్, బాజీ భాష, నరసింహ, అరుణ్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 23న ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం సమావేశం



**అల్వాల్, మార్చి 16 (నినాదం న్యూస్):** ఈ నెల 23న ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ జర్నలిస్టు సంఘం సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలంగాణ ముదిరాజ్ కార్పొ రేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఆయనను జర్నలిస్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న ముదిరాజ్ జర్నలిస్ట్ స్థితిగతులపై చర్చ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. చాచా నెహ్రూ పార్క్ మాసబ్ ట్యాంక్ కు సమీపంలో ఉన్న ఆడిటోరియం సమావేశంలో ఈ నెల 23 వ తేది ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టులు హాజరుకావాలని ఆయన కోరారు.

## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

### •ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో "వీఆర్ఏ – జేఏసీ" సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. పెండింగ్ లో ఉన్న వీఆర్ఏల సర్వీస్ ఉత్తర్వుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపచేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అపరిష్కృతంగా ఉన్న విఆర్ఏ ల పోస్టింగ్ లతో పాటు గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతభత్యాలను వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి 3797 మంది విఆర్ఏ ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ 2023 ఎన్నికల కోడ్ తో నిలిచిపోయిన వీఆర్ఏ సర్వీస్ ఉత్తర్వులను పునఃపరిశీలించి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ సర్వీస్ ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు.ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో విఆర్ఏ జేఏసీ సభ్యులు రాజశేఖర్, రవి సాగర్, సంగమేశ్వర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీస్ ఆధ్వర్యంలో మహిళల కోసం భారీ జాబ్‌మేళ

- స్వశక్తితో బతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింతగా పెరుగుతుంది
- డీజీపి జితేందర్
- మహిళల హక్కులను కాపాడటమే మనం వారికిచ్చే గౌరవం
- సీపీ సుధీర్‌బాబు





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి16(నినాదం న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వారి భాగస్వామ్యంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడేలా భారీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి జితేందర్ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి విధి అని తెలిపారు. మహిళలు గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిలా ఇలా విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలోనూ, అతని సుఖసంతోషాలలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తారని, అటువంటి స్త్రీలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే స్త్రీలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి, వారిలో ఉన్న విభిన్న నైపుణ్యాలను, మేధస్సును ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన విధంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్త్రీలు ఆత్మగౌరవంతో బతకడం ద్వారా వారి విలువ మరింతగా పెరుగుతుందని, స్వశక్తితో బతకడం అనేది అందుకు మరింతగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. స్త్రీలు తమకున్న నైపుణ్యాలను కోల్పోకూడదని, వారికున్న మేధస్సును సమాజానికి ఉపయోగపడేలా చేయాలని అందుకోసం ఉత్సాహంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను దక్కించుకొని సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. మనదేశంలో అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా మనకు గొప్ప సంపద అని, ఆ యువశక్తిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే దేశం మరింతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. రోజురోజుకూ ప్రపంచం మరింతగా కొత్త పుంతలు తొక్కుతోందని, అన్ని రంగాల్లోనూ పోటీతత్వం పెరుగుతోందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను, శక్తియుక్తులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు మాట్లాడుతూ, స్త్రీని గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని, స్త్రీని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని తెలిపారు. మహిళలు తమ నైపుణ్యాలు మరియు మేధస్సును ఉపయోగించుకొని తమ స్వశక్తితో జీవించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం మరియు ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని, అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 2800 మంది ఉత్సాహవంతులైన మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోగా వారిలో విభిన్న అర్హతలు, నైపుణ్యాలు కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలు తమ వృత్తి జీవితంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటును కూడా భవిష్యత్తులో అందిస్తామని కమిషనర్ గారు హామీ ఇచ్చారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ లోని సభ్య కంపెనీలు గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఎంతోమంది ఆశావహులైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం అనేది ఎంతో గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. మహిళలను పురుషులతో సమానంగా చూడడమే మనం వారికి ఇచ్చే గౌరవమని, ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీ పడుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపిఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డిసిపి శ్యామ్ సుందర్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి మరియు ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు: సేఫ్టీ & సెక్యూరిటీ ఫోరమ్, శ్రీ వాసుదేవ్ రావు – గ్రూప్ డైరెక్టర్ CDC SNIST, ఉమెన్స్ ఫోరం: డాక్టర్ రాధికానాథ్, శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్, ట్రాఫిక్ ఫోరమ్: శ్రీనివాస్, శ్రీనివాస టూర్స్ & ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్:మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు కార్పోరేట్ వైద్యం.. కాంగ్రెస్ ధ్యేయం

### •కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి16(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లో సిఎంఆర్ఎఫ్ పథకం కింద లబ్దిదారులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 11 మంది లబ్ధిదారులకు దాదాపు అయిదున్నర లక్షలరూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రతి పేదవానికి కార్పోరేట్ వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసి లు గతంలో కన్నా వేగంగా అందిస్తున్నామని అన్నారు. అలాగే నగరం చుట్టూ టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం , ఉస్మానియా నూతన భవన నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. అ సందర్భంగా



చెక్కులు అందుకున్న అబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదలపాలిట వరం



### •ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన మైలరాం భార్గవి (30), గాజుల రామారం ప్రాంతానికి చెందిన షాజత్ బేగం (88) లు తమ ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి సహాయ నిది నుంచి ఎల్ఓసీ మంజూరుకై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ను ఆశ్రయించారు. వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మైలరాం భార్గవి (30) భర్త మైలారం రమేష్ కు (రూ.1,25,000/-), షాజత్ బేగం భర్త లేట్ షేక్ చంద్ పాషా (రూ.2,00,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ, దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్.. నిరంతర పోరాటం

### •సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు

**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 16 (నినాదం న్యూస్):** పటాన్‌చెరు గత 40 సంవత్సరాలుగా కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతర పోరాటం చేస్తుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు,శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో గల శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధంగా ఐక్యంగా ఒకే నాయకత్వంలో 40 సంవత్సరాలు(1985-2025) పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 40 వ వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. శాండ్విక్ కార్మికులు శ్రమజీవులే కాదని ఆట పాటలతోపాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పోచారం గ్రామ పరిధిలో గల క్రీడా మైదానం లో కార్మికులకు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు ముఖ్య అతిధిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కా రాములు బ్యాటింగ్ చేసి కార్మికులను ఉత్సాహపరిచారు. అనంతరం రాములు మాట్లాడుతు ఒక పరిశ్రమలో 40 సంవత్సరాలపాటు ఒకే నాయకత్వంలో కార్మికులను ఐక్యంగా నిలబెట్టి ఇతరులకు సాధ్యంకాని అనేక అద్భుత విజయాలు సాధించడం అనేది చారిత్రాత్మకమని అన్నారు. కార్మిక సంక్షేమంపై రాజీలేని పోరాటం, పరిశ్రమలో నూతన కార్మికులు రావడానికి యూనియన్ నాయకత్వం ఎప్పటికప్పుడు తీసుకున్న ఎత్తుగడల ద్వారా మరియు పటిష్టమైన కారకర్తలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఇది సాధ్యమైందన్నారు. మధ్య మధ్యలో వస్తున్న అవాంతరాలను చైతన్యం గల శాండ్విక్ కార్మికులు వాటిని అధిగమిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కుల, మతాలకు అతీతంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఈ





ప్రాంతంలో ఒక ఆదర్శవంతమైన ట్రేడ్ యూనియన్ గా సేవలు అందిస్తుందని, జీత భత్యాలు, సౌకర్యాలే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో కూడా కార్మిక సోదరులు చురుకుగా పాల్గొంటున్నారన్నారు. కార్మికుల సంక్షేమం కొరకు నాలుగు కాలనీలు నిర్మించిన ఘనత కూడా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ కే దక్కుతుందని జిల్లాలో ఒక ఆదర్శవంతమైన ట్రేడ్ యూనియన్ గా సాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ముందుంటుందని చుక్క రాములు పేర్కొన్నారు.40 వ వార్షికోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకొని స్వర్ణోత్సవాల వైపుకి మన ప్రయాణం సాగాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. గత కొన్ని రోజులుగా కార్యక్రమాలు నిర్వహించుకుంటు వచ్చేనెల 13న శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40 వసంతాల ముగింపు ఉత్సవాలు మండలంలోని కార్దనూర్‌లో గల జేపీ ఫంక్షన్ హాల్ లో ఉంటాయని ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పాండురంగారెడ్డి, మనోహర్, వీరారావు, సదాశివరెడ్డి, హెచ్ వెంకట్ రావు, బి.మల్లేశం, కే.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి16(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధి లక్ష్మీనగర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఇటీవల నూతనంగా మంజూరైన షెడ్ ఎక్స్‌టెన్షన్ ను కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు అభివృద్ధి రిత్యా ఎలాంటి అవసరాలు ఉన్నా తప్పకుండా కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాలనీ యొక్క సంక్షేమ సంఘం ముఖ్య అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, కోశాధికారి జి. రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, స్థానిక నాయకులు కామేశ్వర రావు, రాజేశ్వర రావు, బట్టు సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, పూస రమేష్, నవీన్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తొలగించాలి



**అల్వాల్, మార్చి 16 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటికను రాంకీ జిహెచ్ఎంసి బారిన నుండి రక్షించాలని పరిసరాల కాలనీవాసులు నిరసన దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. దుర్గంధ వాసన, కాలుష్య మైన వాతావరణంలో ఆయన దీక్ష చేపట్టడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఎప్పుడో మచ్చ బొల్లారం న కు చెందిన సామల వెంకటరెడ్డి అనే ఆ సామి 15 ఎకరాల భూమిని స్మశాన వాటికకు దానం చేశారు. ఇప్పుడు అది స్మశాన వాటిక కాదు డంపింగ్ యార్డ్ గా కొనసాగిస్తున్నారు. కాలనీ వాసులకు గాలి నీరు శబ్ద కాలుష్యం నుండి దుర్గంధ పూరిత నుండి కాపాడాలని డంపింగ్ యార్డ్ను శాశ్వతంగా ఎత్తివేయాలని నిరసనలో తెలిపారు. దాదాపు ప్రతిరోజు 110 ఆటో రిక్షాలు , రోజుకు రెండు ట్రిప్పులు డంపింగ్ చేస్తారని, దానివలన ప్రాంతాలు దుర్వాసన విషవాయువులు నీటి కాలుష్యము , కలుషితమైన నేల తీవ్రమైన వ్యాధులు మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, అందరము ఒకరికొకరు తోడై హిందూ స్మశాన వాటికను ఆక్రమణకు గురికాకుండా రక్షించుకుందామని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్ ,చరణ్ గిరి శోభన్ బాబు జేఏసీ ప్రెసిడెంట్ ఉదయ్ ప్రకాష్ దిలీప్, సుధాకర్ పడాల, బాణాపురం ఆనందరావు, ప్రవీణ్ ,సురేష్ ,అమరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,సహదేవ్, శ్రీనివాస్ రావు, కవిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు.. చలివేంద్రాలు దోహదం

### •ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, మార్చి 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ బాలాజీ రెసిడెన్స్ వద్ద ప్రెసిడెంట్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ.ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆవుల జయమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటుతో ప్రజల, బాటసారుల, వాహనదారుల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. రహదారుల పక్కన చలివేంద్రాల ఏర్పాటుకు మరింత మంది, మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, మహమ్మద్ రషీదా రఫిక్, ఓల్డ్ చింతల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి, సభ్యులు దేగల రాము, మురళీ, రాధాకృష్ణ రెడ్డి, చంద్రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు నాయకులు సతీష్ గట్టోని, ఉదయ్, గోరిగే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వపడేలా క్రీడల్లో రాణించాలి

- క్రీడాభివృదిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** దేశం మొత్తం గర్వించేలా క్రీడల్లో రాణించాలని హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం హుజురాబాద్ లోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో ప్రారంభమైన జిల్లా స్థాయి హాకీ పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్రీడాకారులు క్రీడలను ఆడడం వల్ల పోటీతత్వం పెరుగు తుందని అన్నారు. శారీరక ఉల్లాసం తో పాటు మానసికంగా కూడా చాలా దృఢంగా తయారవుతారని అన్నారు. క్రీడలు, క్రీడాకారులు అంటే తనకెంతో ఇష్టమని, గతంలో తాను కూడా ఇండియా టీంలో క్రికెట్ ఆడానని గుర్తు చేశారు. హుజురాబాద్ లో హాకీ ఆడి చాలామంది క్రీడా కారులు రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో కూడా రాణించారని గుర్తు చేశారు. అలాగే హాకీలో దేశం తరఫున ఆడి హుజురాబాద్ కు ఖ్యాతి తీసుకురా వాలని ఆకాంక్షించారు. కెసిఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగం గా హుజురాబాద్లో కూడా మంచి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పుడు 10 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశారని అన్నారు. హుజురాబాద్ లో ఒక అద్భుతమైన స్టేడియం నిర్మించాలనుకుని మొదల య్యే సమయానికి ఎన్నికలు వచ్చా యని అన్నారు. దురదృష్టవశాత్తు ప్రభు త్వం మారగానే కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ స్టేడియాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాల్సింది ఉండగా స్టేడియం కోసం వచ్చిన నిధులను ఆపి ఇక్కడి క్రీడాకారులను అవమానప రిచిందన్నారు. వెంటనే హుజురాబాద్ స్టేడియం కోసం గతంలో కేటాయిం చిన 10 కోట్ల నిధులను విడుదల చే యాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి క్రీడాకారులపై ప్రేమ ఉంటే వెంటనే 10 కోట్ల నిధులతో స్టేడియాన్ని నిర్మించి క్రీడలను ప్రోత్స హించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రణవ్, మున్సిపల్ కౌన్సిలర్ల , టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### హుస్నాబాద్.. చొప్పదండిలో
## అర్బన్ బ్యాంక్ బ్రాంచ్‌లు ఏర్పాటు

- గడ్డం విలాస్‌రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్




**కరీంనగర్, మార్చి 16(నినాదం న్యూస్) :** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్, బ్యాంక్ లిమిటెడ్ యొక్క మహాజనసభ రెవిన్యూ గార్డెన్ లో గడ్డం విలాస్ రెడ్డి చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు పలు సూచనలు చేసి ఉన్నారు అనంతరం పలు తీర్మానాలు చేయడం జరిగినది సభ్యులు ఎవరైనా యాక్సిడెంట్లుగా చనిపోయినట్లయితే రెండు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం ఇచ్చుటకు తీర్మానం చేయడం జరిగింది సభ్యులకు రెండు సంవత్సరాల డివిడెంట్ ఇచ్చుటకు తీర్మానం చేయడం జరిగింది. బ్యాంకు పరిధిని 20 కిలోమీటర్ల వరకు పెంచుతూ తీర్మానం చేయడం జరిగింది. హుస్నాబాద్ చొప్పదండిలో బ్రాంచ్ లు ఏర్పాటు చేయుటకు తీర్మానంలో ఆమోదించినారు. బ్యాంకు నిర్వాణకై కావలసిన వాటిపై చర్చించి ఎజెండా అంశములను ఆమోదించినారు. ఈ సభలో పాలకవర్గ సభ్యులు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మడుపుమోహన్ ముక్క భాస్కర్ బొమ్మరా తి సాయి కృష్ణ ముద్రసాని క్రాంతి రేగొండ సందీప్ మూలలక్ష్మీ రవీందర్, ఏ విద్యాసాగర్ ఈ లక్ష్మణ్ రాజు మహమ్మద్ సమయుద్దిన్ మంగి రవీందర్ నాగుల సతీష్ మార్కారాజు గంజి అంజయ్య , బ్యాంకు ముఖ్య నిర్వహణ అధికారి నునుగొండ శ్రీనివాస్, జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ ఎలుక సుధాకర్, సభ్యులు ముప్పిడి సునీల్ ఆది మల్లేశం కల్యాణపు ఆగయ్య రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా
## పొట్టి శ్రీరాములు జయంతి

- అమరజీవి సేవలు చిరస్మరణీయం
- వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** దేశసేవే దేవుడు సేవ అని నమ్మి ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించిన మహ నీయుడు వైశ్య జాతి ముద్దుబిడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రత్యేక ఆంధ్ర కోసం 48 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయిత రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు అన్నారు. ఆదివారం అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతి ని పురస్కరించుకొని, పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైశ్యులు సేవ చేయడంలో ఎప్పుడు ముందుంటారని అలాంటి వైశ్య కులంలో పుట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రత్యేక ఆంధ్ర కావాలని 48 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని వారు కొనియాడారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి రేణిగుంట రాజు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజభాస్కర్ ఆకినపల్లి శ్రీనివాస్ గంప సురేందర్ భ్యాంశాని రమేష్ బాబు రావికంటి మధుబాబు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు అయిత సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రాణం తీసిన.. ఈవెంట్

- రైల్వే ట్రాక్‌పై మృతి చెందింది ప్రేమజంట
- మాకు ఏమీ తెలియదు అంటున్న ఇరు కుటుంబ సభ్యులు





**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** ఓ ఈవెంట్ లో పరిచయం కాస్త ప్రేమగా మారి వారి ప్రేమను కుటుంబ సభ్యులు ఒప్పుకోరని తలచిన ఆ జంట రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో చోటుచేసుకుంది. ఇల్లందకుంట మండలం లోని రాచపల్లి గ్రామానికి చెందిన మెనుగు రాహుల్(18) అనే యువకుడికి నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని సోమరం పేట( ఎరువచింతల) గ్రామానికి చెందిన గోలేటి శ్వేత(20) అనే యువతితో ఈవెంట్లో లో పరిచయం ఏర్పడింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫెయిల్ అయిన రాహుల్ పని నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లాడు. గోలేటి శ్వేత కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీలో బిఏ మొదటి సంవత్సరం చదువుతుంది. ఈ తరుణంలో ఓ ఈవెంట్ జరగగా ఆ సమయంలో ఇద్దరి మధ్య పరిచయమేర్పడి అది కాస్త ప్రేమగా మారింది. గత శివరాత్రి ఇంటికి వెళ్లిన శ్వేత తిరిగి కరీంనగర్ కళాశాలకు చేరుకుంది. గత నాలుగు రోజుల క్రితం మృతుడి తల్లి ఇంటికి రావాలని కోరడంతో ఇంటికి వచ్చిన రాహుల్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఎగ్జామ్ రాసి ఇంటి వద్ద పనులలో పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లిన రాహుల్ అప్పటికే కరీంనగర్ నుండి జమ్మికుంటకు వచ్చిన శ్వేత ఇద్దరు కలుసుకొని తమ ప్రేమ విషయం తెలిస్తే కుటుంబ సభ్యులు ఒప్పుకోరనే సున్నిత మనస్తత్వంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకు న్నారు. జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి శివారులో గల రైల్వే ట్రాక్ పై ఆదివారం రాత్రి సుమారుగా ఏడు గంటల 15 నిమిషాల సమయంలో ఆత్మహత్య పాల్పడేందుకు సిద్ధపడగా గూడ్స్ డ్రైవర్ హారన్ మోగించినప్పటికీ లేవకుండా అలాగే పడుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సదరు డ్రైవర్ రైల్వే శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. మృతురాలి తండ్రి గోలేటి రాజలింగం తన కూతురు శివరాత్రి రోజు ఇంటికి వచ్చి కాలేజీకి వెళ్లిపోయిందని తమకు ఫోనుకు సంబంధించిన విషయం కానీ అబ్బాయి విషయం కానీ తెలియదని పేర్కొన్నారు. అదేవిధంగా మృతుడి తండ్రి సైతం వివరాలు తెలియని తాను కూడా హైదరాబాదులో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నానని రాజు తెలిపారు. ఇరువురి మధ్య ప్రేమ వ్యవహారం నడిచినట్లు గతంలో అబ్బాయి తన మిత్రులతో చర్చించినట్లు తెలిసింది. రెండు కుటుంబాలు సైతం తమ పిల్లల విషయం తెలియదని ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు కూడా తెలియదని వెల్లడించారు. ఇరు కుటుంబాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి పేర్కొన్నారు. కాగా రెండు కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు ఇద్దరు పిల్లలు సున్నిత మనస్తత్వం కలవారని ప్రేమ వ్యవహారం తెలిస్తే ఒప్పుకోరనే మృతి చెందినట్లు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా రెండు కుటుంబాలలో ఆత్మహత్య విషాదం నింపింది.

### ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన
## అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మర్చి 16(నినాదం న్యూస్) :** సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళు తున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తా నాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి, ఆదిత్య హాస్పి టల్లో చికిత్స పొందుతున్నా కిషోర్, ఆదిత్య లను.. అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయ కులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు..

## మల్లన్న స్వామికి 60 వేల బోనాలు

- మల్లన్నను దర్శనం చేసుకున్న లక్షల మంది భక్తులు



**కోరుట్ల, మార్చి 6(నినాదం న్యూస్) :** తెలంగాణ లంగాణలోనే అతిపెద్ద మల్లన్న బోనాల జాతర జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దపూర్ లో అంగరంగ వైభవంగా జరిగింది. కాముడి పౌర్ణమి మొదటి ఆదివారం నిర్వహించే బోనాల జాతరలో వేలాది మంది భక్తులు బోనాలతో పెద్దపూర్ వచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే మల్లికార్జున స్వామిని స్థానికులతో పాటు చుట్టూ పక్కల జిల్లాలు, పక్క రాష్ట్రాల భక్తులు ఆరాధ్య దైవంగా కొలుస్తారు. మల్లన్నకు ఇష్టమైన ఆదివారం రోజున గత 30 ఏండ్లుగా గ్రామస్థులు ప్రతి ఆదివారం మాంసాహారం, మద్యం ముట్టుకోకుండా నియమ నిష్టలతో ఉంటారు. ఆదివారం మల్లన్న ఆలయంలో ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. పట్నాలు వేసి, మల్లికార్జునుడికి ఇష్టమైన బోనాలను భక్తులు నైవేద్యంగా సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉపవాస దీక్షలతో భక్తులు స్వామి వారిని దర్శించుకొని, పట్నాలు వేసి, బంగారం (బెల్లం) తులాభారం, వందల సంఖ్యలో గొర్రె పిల్లలను మల్లన్నకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఇష్టమైన గూడాన్నం, పరమాన్నం బోనాలు తీసి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. శివసత్తుల ఆటలు, ఒగ్గు కళాకారుల డప్పు మోతలతో ఆలయ పరిసరాలు సందడిగా కనిపించాయి. నైవేద్యం వండి స్వామి వారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. సాయంత్రం ఒకేసారి సుమారు 60 వేలకు పైగా బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. స్వామి వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల శోభాయాత్ర అనంతరం రథోత్సవం జరిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డీఎస్పీ రాములు సిఐలు నిరంజన్ రెడ్డి, సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## క్రీడలతోనే మానసిక ప్రశాంతత


- హుజురాబాద్ పేరు జాతీయ స్థాయిలో నిలబెట్టాలి
- క్రీడలను ప్రోత్సహించేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- హాకీ టోర్నమెంట్ ప్రారంభించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజురాబాద్ వేదికగా హాకీ టోర్నమెంట్ జరగడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోకి కూడా హాకీ పట్ల అవగాహన పెరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో నిర్వహించిన హాకీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులతో కరచాలనం చేసి గొప్పగా రాణించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో ఉపయోగపడ తాయని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి అండగా
## నిలిచిన ఆలయ ఫౌండేషన్

**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన నామని రాజయ్య అనే రైతు అనారోగ్యాని కి గుర్రై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ " ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ " అవసరం ఉండగా ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆదివారం ఉదయం ఆక్సిజన్ కాంన్సెంట్రేటర్ ను అందించినట్లు గుణసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్న ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి కి నామిని రాజయ్య కుటుంబం సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలోవిద్యా వైద్యం ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం గొప్ప సంకల్పం అభినందనీయం ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత నామని విజెందర్ నామని రమేష్ పాల్గొన్నారు.



## ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా జరుగుతున్న నిరసన దీక్షలు అయిదవ రోజుకి చేరాయి. అందులో భాగంగా ఆదివారం దీక్షలలో మాదిగ న్యాయవాదులు కూర్చున్నారు ఈ దీక్షలను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ప్రారంభించారు. అనంతరం బండ శ్రీనివాస్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ విరామం లేకుండా 30 ఏళ్ల నుండి తన లక్ష్యం అయిన టువంటి ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. దీని ప్రకారం ఎస్సీ వర్గీకరణను అన్ని ఉద్యోగ నియామకాలలో ఎస్సి వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ లో మాదిగలకు మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకుని నేదు భర్తీ చేస్తున్న గ్రూప్ 1,2,3,మరియు హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలలో వర్గీకరణను అమలు చేసి మాదిగ , ఉపకులాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 18వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించి వెంటనే చట్ట రూపంగా మార్చి మాదిగ , ఉప కులాల ప్రజలకు న్యాయం చేయాలని అదేవిధంగా ఎస్సీల జనాభా పెరిగిన కారణంగా ఎస్సీ రిజర్వేషన్ ను 18 శాతం పెంచుటకు బిల్లును కూడా రూపొందించాలని ముఖ్యమంత్రికి సూచించారు. దీక్షలలో న్యాయవాదులు జీడి రవితేజ, ఎర్రోళ్ల రమేష్, బత్తుల తిరుపతి,బొనగిరి శివరామకృష్ణ, మహమ్మద్ రఫీ, డాక్టర్ తడికమళ్ళ శేఖర్ , ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ కూర్చున్నారు. సందర్శించిన వారిలో ఎంఈఫ్ నాయకులు కలవల మల్లయ్య, బిజెపి సీనియర్ నాయకులు తిప్పబత్తిని రాజు, తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర కార్యదర్శి అంకతి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొడ్డు సంజీవ్, తాళ్ళపల్లి అమరేందర్ గౌడ్, శనిగరపు అంజి ,అశోక్ తదితరులు ఉన్నారు.

## కేటీఆర్, జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నేతలు

- ప్రభుత్వపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమనేని పరుశురామరావు



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దళితుడు అనే చిన్న చూపుతో ఏకవచనంతో అమర్యాదగా మాట్లాడిన సంద ర్భంగా జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరుశురామరావు ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జగదీశ్ టిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి ల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో అభివృద్ధి పేరుతో కల్వకుంట్ల కుటుంబం బాగు పడింది తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని వారు ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు దళితులను చిన్నచూపు చూసిందని పదవి పోయిన తర్వాత కూడా దళితుల పట్ల వివక్ష చూపెడుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన గులాబీ బాస్ చంద్రశేఖర రావు కనీసం దళితులకు సముచిత స్థానం కూడా కల్పించలేదని ఆయన అన్నారు. దళితులను ఏ రోజు కూడా పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దళిత స్పీకర్ ని నియమించడం జరిగిందని అది జీర్ణించుకోలేని ప్రతిపక్ష నేతలు దళిత స్పీకర్ను నిండు సభలో అఘోరంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఒక దళితుడుని స్పీకర్ గా జీర్ణించుకోలేని జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ లు అసెంబ్లీ సాక్షిగా అవమానిస్తూ వారు మాట్లాడిన తీరు వారి అహంకారానికి నిదర్శనం మని దానికి నిరసనగా ఆదివారం వారి దిష్టిబొమ్మలు దహనం చేయడం జరిగిందని ఆయన ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. ఇలాంటివారిని పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదానందం, డిసిసి ప్రధాన కార్యదర్శి గూడపు సారంగపాణి,మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక-శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అకినపల్లి శ్యామ్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, నాయకులు అంబాల రాజ్ కుమార్, సాంబశివరెడ్డి, వాసాల రామస్వామి, వానరసి జాన్, గాజ వీర గోపాల్, రాచపల్లి శ్రీనివాస్, లింగారావు, వెంకటేష్, గోలి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## పారమిత స్కూల్‌లో ఘనంగా విరంచి వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, మర్చి 16(నినాదం న్యూస్) :** స్థానిక మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో విరంచి అనే పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఆదివారం రోజున ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఇట్టి వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చేసిన తెలంగాణ జానపదాలు, రైతులు మరియు సైనికుల యొక్క గొప్పతనాన్ని వివరించే నృత్య ప్రదర్శన, శివ తాండవ ప్రదర్శన, సర్కస్ నాట్య ప్రదర్శన, పుష్ప నాట్య ప్రదర్శన, పరమానందయ్య శిష్యుల నాటక ప్రదర్శనల వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత ప్రపంచానికి పోటీ పడుతూ, అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుంటూ వారిలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మ స్థైర్యం అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు మాట్లాడుతూ, విద్యార్థులు కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించుకుంటూ, ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకొంటూ, మారుతున్న టెక్నాలజిని విద్యా విషయాలకు అనుసంధానించుకుంటూ, ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా ముమ్ముందుకు వెళ్లాలని, విద్యార్థుల కృషిని అభినందించి అన్ని రంగాలలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి. యస్వి. రమణ, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈ పండు గుండె జబ్బులకు దేవుడిచ్చిన వరం..

### -ఒక్కసారి తింటే కొవ్వు కరిగిపోవాల్సిందే..!



భారతదేశం మూలికలు, ఔషధ మొక్కలకు నిలయం. ఆయుర్వేదంలో అనేక ప్రాణాంతక వ్యాధులను నయం చేయడానికి మూలికా ఔషధాన్ని ఉపయోగిస్తారు. అలాంటిదే నోని అనే అద్భుతమైన ఔషధ నిధి నోని ఫ్రూట్.నోని అనేది భారతదేశంలో సాధారణంగా కనిపించే ఒక రకమైన పండు. దీనిని ఇంగ్లీష్‌లో ఇండియన్ మల్బరీ లేదా నోని అంటారు. నోని మొక్క శాస్త్రీయ నామం మోరిండా సిట్రిఫోలియా. నోని మొక్కలు చిన్న చెట్లు లేదా పెద్ద పొదల రూపంలో ఉంటాయి. దీని పండ్లు గుండ్రంగా, కొద్దిగా మృదువుగా ఉంటాయి.నోని ఫ్రూట్ పండినప్పుడు దాని రంగు లేత పసుపు నుండి బంగారు రంగులోకి మారుతుంది. నోని పండు, ఆకులు, వేర్లు, బెరడు మొదలైన వాటిని మందులు, ఆహార పదార్థాలలో ఉపయోగిస్తారు. నోనిలో సహజ చక్కెర-నియంత్రణ లక్షణాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెరను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. నోని చక్కెర-నియంత్రణ లక్షణాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. నోని పండు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. నోని పండ్ల రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.నోని పండ్ల రసం చర్మాన్ని ఆరోగ్యంగా మరియు ప్రకాశవంతంగా మార్చడానికి సహాయపడుతుంది. నోని జ్యూస్ తాగడం వల్ల ముడతలు తగ్గుతాయి. ఇది జుట్టుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. నోనిలో సహజ శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి కీళ్లలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది ఆర్థరైటిస్ వంటి పరిస్థితులలో ప్రయోజనకరంగా ఉంటుంది.నోని గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. నోని జ్యూస్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

### చల్లని నిమ్మరసం తాగే ముందు జాగ్రత్త..!

నిమ్మకాయ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కడుపుకు సంబంధించిన అనేక సమస్యలను తొలగిస్తుంది. వేసవిలో జనాలు ఎక్కువగా నిమ్మకాయలను వాడుతుంటారు. వారు రోజుకు ఎక్కువసార్లు నిమ్మరసం తాగుతారు.నిమ్మకాయలలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. శరీరంలో విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల అనేక శారీరక సమస్యలు వస్తాయి. నిమ్మకాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాల నుండి మొత్తం ఆరోగ్యం వరకు అనేక సమస్యలు వస్తాయి. పెద్దలకు రోజుకు ఒకటి లేదా రెండు గ్లాసుల నిమ్మరసం సరిపోతుంది. కానీ అధిక వినియోగం అనేక శారీరక సమస్యలను కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.నిమ్మకాయను అధికంగా తీసుకోవడం వల్ల దంతాలు దెబ్బతింటాయి. దీనివల్ల దంతాలు సున్నితంగా మారవచ్చు. కావిటీస్ సమస్య పెరగవచ్చు. మీ దంతాలను రక్షించుకోవడానికి, నిమ్మకాయ నీరు తాగేటప్పుడు స్ట్రా ఉపయోగించండి. ఇది ఆమ్ల ద్రవం దంతాలతో ప్రత్యక్ష సంబంధంలోకి రాకుండా నిరోధిస్తుంది.

# అడవి తల్లికి ఆపద

- ఆకు రాలే కాలంలో ఆహుతి
- అధికారుల ఆలసత్వం
- పర్యావరణానికి ముప్పు
- వన్యప్రాణులకు హాని
- అటవీ ఉత్పత్తులు అగ్గిపాలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): పచ్చని చెట్లతో ఆక్సీజన్ పంచే అడవి తల్లికి ఆపదచ్చింది. కాపాడాల్సిన అధికారుల నిర్లక్ష్యంతో అగ్నికి ఆహుతవుతున్నాయి. ప్రతి వేసవి కాలంలో ఆకురాలడం సహజమే అయినప్పటికీ అడవిలో జరిగే నష్టం అంతా ఇంతా కాదు. దీంతో విలువైన అటవీ సంపద, పర్యావరణ సమతూల్యత దెబ్బ తింటున్నది. ఎండాకాలం వచ్చిందంటే అటవీశాఖ అప్రమత్తం కావల్సివుంది. ఆకు రాల్చే ప్రాంతంలో కార్చిచ్చుకు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో కీలకం. అయితే ఎండాకాలం మొదలైనా సంబంధిత అధికారులు మాత్రం ఎక్కడా చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో గత వారం రోజులుగా ఎలగడి పడి నిప్పంటుకుంది. దీంతో అటవీ విస్తీర్ణంలో అటవీ ఉత్పత్తులు కాలి బూడిదవుతున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు ఏర్పాటు చేసిన ప్లాంటేషన్లు అగ్గి మంటలకు కాలి బూడిదవుతున్నాయి.**

#### అడవుల సంరక్షణలో విఫలం

రాష్ట్రంలో 26, 90,370 హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉంది. ఇందులో దాదాపు పది శాతం పోడు పేరిట ఆక్రమణలకు గురైనట్లు అంచనా. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అడవుల సంరక్షణ పై అంత శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలున్నాయి. పోడు పేరిట అటవీ భూముల అక్రమణలు, ఎలగడి పడి అడవులు అగ్నికి ఆహుతి కావడంపై అధికారుల అలసత్వం విమర్శలకు తావిస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరితహారం కార్యక్రమానికి ఏటా రూ.10వేల కోట్ల పైగా ఖర్చు చేసిందే కానీ అడవుల నరికివేత, కాలిపోవడాన్ని నిలువరించలేక పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవం పేరిట పచ్చదనం పెంపు కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినా అధికారులు మాత్రం అడవుల సంరక్షణ పై శ్రద్ధ చూపెట్టడం లేదు. దీంతో పర్యావరణ ప్రేమికులు విమర్శలు గుప్పిస్తున్నారు. విలువైన అటవీ సంపదకు నష్టం వాటిల్లడం కాకుండా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందనే ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.

#### వన్య ప్రాణులకు ప్రాణహాని

వేసవికాలం వచ్చిందంటే వన్యప్రాణులకు ఇబ్బందే ఎదురవుతుంది. అడవిలో సరైన నీటి వసతి లేక వనం వీడి జనంలోకి వస్తున్నాయి. అయితే అడవుల్లో ఎలగడి చిచ్చు వన్యప్రాణుల ప్రాణాల మీదకు తెస్తున్నది. చిన్న అగ్గిరవ్వ అంటుకున్న అడవినంతా దహనం చేస్తుంది. అడవిలో జీవించే దుప్పులు, జింకలు, కుందేల్లు, ఎలుగుబంట్లతో పాటు వేలాది జీవాలు బోరుమంటున్నాయి. మంటలకు కోతులు అడవులను విడిచి ఊళ్లోకి వస్తున్నాయి. ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు విడుస్తున్నాయి. అడవిలో పక్షులు ఎగిసిపడే మంటలకు విలవిల్లాడి పోతున్నాయి. అడవుల్లో చెట్ల పొదుల మధ్య పక్షులు పెట్టిన గుడ్లు కాలి బూడిదవుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల స్థావరాలను కోల్పోయి తగ్గుముఖం పడుతున్నాయి.

#### అటవీ ఉత్పత్తులు అగ్గిపాలు

అడవుల్లో లభించే ఉత్పత్తులు అగ్గిపాలవడంతో ప్రాంత గిరిజనులు ఉపాధిని కోల్పోతున్నారు. అడవుల్లో ప్రకృతి సిద్దంగా లభ్యమయ్యే పండ్లు, ఇతరత్రా ఉత్పత్తులు అగ్గి మంటలకు కాలిపోతున్నాయి. ఎండాకాలంలో అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన గిరిజనులు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి ఏటా అడవులు తగలబడి పోతుండడంతో అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఈ ప్రాంత గిరిజనులు ఆరోపిస్తున్నారు. అడవుల్లో ఎగిసిపడుతున్న ఎలగడితో అటవీ ఉత్పత్తులు లభించక గిరిజనులు బతుకు దెరువు కోసం వలస పోతున్నారు. చేతినిండా అటవీ ఉత్పత్తులను సేకరించే వారు పనికోసం పాకులాడే పరిస్థితులు నెలకొన్నాయి.

#### ముందస్తు చర్యలేవి..?

ఆకు రాలే సమయం నుంచి ఆకు చిగురించే వరకు అటవీశాఖ అధికారులు కీలకంగా వ్యవహరించాల్సి వుంది. ఆకు రాలిన తర్వాత ఎలగడి పడి అడవంతా దహనం అయి పోతుంది. అలాంటి పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు నిమగ్నం కావాలి. కానీ ఓ వైపు అడవులు దహించుకు పోతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలోనే అనేక ప్రాంతాల్లో అడవులు అంటుకుని కాలిపోతున్నాయి. ఎలగడి పడినా మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు



# ఖాళీ కడుపుతో వేపాకు తింటే శరీరంలో జరిగే అద్భుతాలు..!



వేప ఆకు శక్తివంతమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. శరీరంలో విషాన్ని తొలగిస్తుంది. అవయవ పనితీరును మెరుగుపరుస్తుంది. వేప ఆకులలో జింక్, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి.ఇవి చర్మ వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. దీని రసం లేదా నూనె వాపు, నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులకు దివ్యౌషధంగా పనిచేస్తుంది.ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరిస్తుంది. ఇది డయాబెటిక్ రోగులకు ప్రయోజనం చేకూరుస్తుంది. వేప ఆకులను నమలడం వల్ల చర్మ సమస్యలు తగ్గుతాయి. శరీరం సహజ కాంతి పెరుగుతుంది.ప్రతిరోజు ఉదయం వేపాకు తినడం వల్ల కాలేయానికి మేలు చేస్తుంది. కాలేయ సంబంధిత సమస్యలు వేపాకు తింటే ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు. వేపాకు మన శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేస్తుంది. మన చర్మాన్ని కాపాడుతుంది. ఇతర అవయవాలకు కూడా మేలు చేస్తుంది.వేపాకును ప్రతిరోజు తీసుకుంటే వేపాకులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాల వల్ల చర్మం పైన వచ్చే మొటిమలు, మచ్చలు, ఇతర ఇన్ఫెక్షన్లు మాయమవుతాయి. వేపాకుతో ఒత్తిడికి చెక్ ఇక ప్రతిరోజు పరగడుపున వేపాకును తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆందోళనలు నయం చేయడంలో వేపాకు కీలకంగా పనిచేస్తుంది.వేపాకులో ఉండే ఫైబర్ కారణంగా మలబద్ధకం వంటి సమస్యలు పోతాయి. అయితే ప్రతిరోజు ఉదయాన్నే పరగడుపున మూడు నుంచి నాలుగు వేపాకులను నమిలి తినాలి. వేపాకులను తినలేకుంటే వేపాకు రసం కూడా తీసుకోవచ్చు. వేపాకు పొడిని కూడా నీటిలో కలుపుకుని తాగవచ్చు.అయితే ఎక్కువగా తీసుకోవడం మాత్రం మంచిది కాదు. వేపాకును తీసుకునే వారికి ఎటువంటి దుష్ప్రభావాలు కనిపించినా, వెంటనే దానిని వాడడం మానేయాలి. దీర్ఘకాలిక వ్యాధులకు, సీజనల్ వ్యాధులకు, రకరకాల ఇన్ఫెక్షన్లకు దివ్య ఔషధంలా పనిచేసే వేపాకులో ఉన్న గుణాలను దృష్టిలో పెట్టుకుని ప్రతిరోజు ఒక క్రమ పద్ధతిలో దాని వినియోగం చేస్తే అది ఖచ్చితంగా సత్ఫలితాలను ఇస్తుంది.

# మార్కెట్

## చార్జింగ్‌లో విషయంలో ఈ ఫోన్స్‌కు నో పోటీ..



మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ ధర రూ. 29,999గా ఉంది. మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ 4500 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ ఫోన్ 125 వాట్స్ టర్బోపవర్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది.ఒకే ఛార్జ్‌పై బ్యాటరీ లైఫ్ 40 గంటల వరకు ఉంటుందని కంపెనీ పేర్కొంది. ఎడ్జ్ 50 ప్రోలో 6.7 అంగుళాల పీఓఎల్ఈడీ డిస్‌ప్లే ఉంది. ఇది స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 3 ఎస్ఓసీ ద్వారా శక్తి నిస్తుంది, 12 జీబీ ర్యామ్‌తో వచ్చే ఈ ఫోన్ 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఆకర్షిస్తుంది.వన్‌ప్లస్ నార్డ్ 4 100 వాట్స్ సూపర్ వీఓటీసీ ఛార్జింగ్‌కు మద్దతు ఇచ్చే 5,500 ఎంఏహెచ్ బ్యాటరీతో ఆకర్షిస్తుంది. ఈ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7 ప్లస్ జెన్ 3 చిప్‌సెట్‌తో వస్తుంది. ఈ ఫోన్ మెటల్ యూనిబాడీ డిజైన్‌తో 120 హెచ్‌జెడ్ ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. 16 ఎంపీ ఫ్రంట్ కెమెరా, ఓఐఎస్ మద్దతుతో 50 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్ ధర రూ. 28,999గా ఉంది.పోకో ఎక్స్7 ప్రో ఫోన్‌ను రూ. 25,999కు కొనుగోలు చేయవచ్చు. ఈ ఫోన్ భారీ 6,550 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే 90 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది. ఈ ఫోన్ ఒక గంటలోపు పూర్తిగా ఛార్జ్ అవుతుంది. అలాగే కేవలం 34 నిమిషాల్లో ఫోన్ పూర్తిగా చార్జ్ అవుతుంది. ఈ ఫోన్ మీడియా టెక్ డైమెన్సిటీ 8400 అల్ట్రా చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుంది.రియల్ మీ జీటీ 6టీ ఫోన్ రూ. 27,999కు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్ స్నాప్‌డ్రాగన్ 7ప్లస్ జెన్ 3 చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. అలాగే ఇన్‌బిల్ట్ 5,500 ఎంఏహెచ్ బ్యాటరీను కేవలం 32 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్ చేసేలా 120 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ మద్దతును పొందుతుంది. జీటీ 6టీ 6.78 అంగుళాల 8టీ ఎమోఎల్ఈడీ ప్యానెల్‌తో వస్తుంది. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమెరాతో వస్తుంది.పోకో ఎఫ్-6 ఫోన్ రూ. 29,990కు అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో 90 వాట్స్ టర్బో ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది. 6.67 అంగుళాల క్రిస్టల్ రెస్ ఫ్లో ఎమోఎల్ఈడీ ప్యానెల్, 50 ఎంపీ కెమెరా సిస్టమ్, 20 ఎంపీ ఫ్రంట్ కెమెరాతో వచ్చే ఈ ఫోన్ స్నాప్ డ్రాగన్ 8 ఎస్ జెన్-3 ఎస్ఓసీ ప్రాసెసర్ ఆధారంగా పని చేస్తుంది.

### ఆదాయపు పన్ను

# చెల్లింపుదారులకు అలెర్ట్

***టీడీఎస్ పన్ను ఎగవేతను నిరోధించడంలో సహాయపడుతుంది. ప్రభుత్వానికి స్థిరమైన ఆదాయానికి హామీ ఇస్తుంది. మూలం వద్ద పన్ను తగ్గింపు (టీడీఎస్) నియమాలను సవరిస్తున్నట్లు బడ్జెట్ 2025 ప్రకటించారు. ఈ మేరకు ఏప్రిల్ 1, 2025 నుంచి నూతన నియమాలు అమలు కానున్నాయి. ఈ మార్పు లు పన్ను చెల్లింపుదారులకు, ప్రధానంగా పెట్టుబడిదారులు, సీనియర్ సిటిజన్లు, కమిషన్ సంపాదించేవారికి ఆర్థిక ఉపశమనం అందిస్తారు. ఆ నియమాలు ఏంటో? ఓ సారి తెలుసుకుందాం.....***




**మ్యూచువల్ ఫండ్స్ అండ్ స్టాక్స్**

డివిడెండ్ ఆదాయం, మ్యూచువల్ ఫండ్ ఆదాయాలపై అధిక మినహాయింపు పరి మితి ద్వారా పెట్టుబడిదారులు ప్రయోజనం పొందవచ్చు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన 2025-26 కేంద్ర బడ్జెట్‌లో, ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చేలా స్టాక్‌ల నుంచి డివిడెండ్‌లు, ఎంఎఫ్ యూనిట్ల నుండి వచ్చే ఆదాయంపై టీడీఎస్ మినహాయింపు పరిమితిని రూ.5,000 నుండి రూ.10,000కి రెట్టింపు చేసింది.

**డివిడెండ్ ఆదాయం**

బడ్జెట్‌లో డివిడెండ్ ఆదాయంపై టీడీఎస్ పరిమితిని సవరించారు. ఈ మినహాయింపును రూ. 5,000 నుండి రూ. 10,000 కు పెంచింది, తద్వారా పెట్టుబడిదారులు తమ ఆదాయాలలో ఎక్కువ మొత్తాన్ని నిలుపుకునేందుకు అవకాశం ఇచ్చింది.

**సీనియర్ సిటిజన్లు**

సీనియర్ సిటిజన్లకు ఎక్కువ ఆర్థిక ఉపశమనం అందించడానికి ప్రభుత్వం టీడీఎస్ మినహాయింపు పరిమితిని రెట్టింపు చేసింది. ఏప్రిల్ 1, 2025 నుంచి బ్యాంకులు ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం వడ్డీ ఆదాయాలు రూ. 1 లక్ష దాటితేనే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు నుంచి వడ్డీ ఆదాయంపై టీడీఎస్‌ను తగ్గిస్తాయి.ఒక సీనియర్ సిటిజన్ వార్షిక వడ్డీ ఆదాయం ఈ పరిమితిలోపు ఉంటే టీడీఎస్ తగ్గించరు.

**సాధారణ పౌరులు**

60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు వడ్డీ ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ. 40,000 నుండి రూ. 50,000 కు పెంచారు. ఈ చర్య ముఖ్యంగా ఎఫ్‌డీ వడ్డీని కీలక ఆదాయ వనరుగా ఆధారపడే డిపాజిటర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పుడు, బ్యాంకులు ఒక ఆర్థిక సంవత్సరంలో సంపాదించిన మొత్తం వడ్డీ రూ. 50,000 దాటితేనే టీడీఎస్‌ను తీసివేస్తాయి.

**వివిధ చెల్లింపులు**

లాటరీలు, క్రాస్‌వర్డ్ పజిల్స్, గుర్రపు పందాల నుంచి వచ్చే ఆదాయాలకు సంబంధించిన టీడీఎస్ నియమాలను ప్రభుత్వం సవరించింది. గతంలో ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 10,000 దాటితే బహుళ చిన్న మొత్తాల్లో అందుకున్నప్పటికీ టీడీఎస్ తగ్గించేవారు. ఈ కొత్త నిబంధన ప్రకారం ఒకే లావాదేవీ రూ. 10,000 దాటినప్పుడు మాత్రమే టీడీఎస్ వర్తిస్తుంది.

**బీమా ఏజెంట్లు, బ్రోకర్లు**

బీమా, బ్రోకరేజ్ రంగాలలోని నిపుణులకు సమ్మతిని సులభతరం చేయడానికి, నగదు ప్రవాహాన్ని పెంచడానికి బడ్జెట్ 2025లో కమీషన్లకు టీడీఎస్ మినహాయింపు పరిమితిని పెంచింది. బీమా కమీషన్ల పరిమితిని ఏప్రిల్ 1, 2025 నుంచి రూ.15,000 నుండి రూ.20,000కి పెంచారు.

### మూడేళ్లల్లో ఎఫ్‌డీలపై

# ముచ్చటైన రాబడి..



ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.8లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,89,517గా ఉంది. అంటే రాబడి రూ. 1,89,517గా ఉంది. అలాగే సీనియర్ సిటిజన్లకు మెచ్యూరిటీ మొత్తం రూ. 10,04,198గా ఉంది. అంటే అంచనా వేసిన రాబడి రూ. 2,04,198గా ఉంది.

# ఆ పథకాల్లో పెట్టుబడితో పన్ను బాదుడికి చెక్..

***ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 మార్చి 31న ముగియనుంది. ఐటీఆర్ సీజన్ 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుంది. పాత పన్ను విధానంలో 2025 ఆర్థిక సంవత్సరానికి కొంత ఆదాయపు పన్ను ఆదా చేసేలా ఎన్‌పీఎస్, ఈఎల్ఎస్ఎస్, పీపీఎఫ్ వంటి పన్ను ఆదా సాధనాలలో పెట్టుబడి పెట్టడానికి పన్ను చెల్లింపుదారులకు మార్చి 31 వరకు దాదాపు 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి.ముఖ్యంగా ఆదాయపు పన్ను చట్టంలోకి కొన్ని సెక్షన్ల వివరించిన పెట్టుబడి పథకాల్లో పెట్టుబడితో భారీగా పన్ను ఆదా చేయవచ్చు. ఆ చట్టాల గురించి వివరాలను తెలుసుకుందాం....***




**సెక్షన్ 80సీ**

సెక్షన్ 80సీ అనేది అత్యంత విస్తృతంగా ఉపయోగించే పన్ను ఆదా మార్గం. ఇది ఒక ఆర్థిక సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు తగ్గింపులను అనుమతిస్తుంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, జాతీయ పొదుపు ధ్రువీకరణ పత్రం (ఎన్ఎస్‌సీ), ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఈక్విటీ-లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్, జీవిత బీమా ప్రీమియంలు, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల్లో పెట్టుబడితో ఆదాయపు పన్ను ఆదా చేయవచ్చు.

**సెక్షన్ 80డీ**

ఈ సెక్షన్ ద్వారా ఆరోగ్య బీమా ప్రీమియంలను చెల్లించే ఆదాయపు పన్ను మినహాయింపు పొందవచ్చు. పర్సనల్, కుటుంబం, తల్లిదండ్రుల వైద్య బీమా కోసం చెల్లించే ప్రీమియంలపై ఆదాయపు పన్ను మినహాయింపులు ఇస్తారు. పర్సనల్, భార్య, పిల్లలకు రూ. 25,000. తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్లు అయితే రూ. 50,000, అలాగే ఆరోగ్య పరీక్షల కోసం అదనంగా రూ. 5,000 మినహాయింపు ఇస్తారు.

**సెక్షన్ 80ఈ**

విద్యా రుణాలపై చెల్లించే వడ్డీపై కూడా ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది. ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలపై చెల్లించే వడ్డీని పూర్తిగా తగ్గించవచ్చు. తగ్గింపు మొత్తానికి పరిమితి లేదు, కానీ తిరిగి చెల్లింపు ప్రారంభం నుంచి 8 సంవత్సరాల వరకు ప్రయోజనం అందుబాటులో ఉంటుంది.

**సెక్షన్ 80ఈఈ, 80ఈఈఏ**

గృహ రుణ వడ్డీ చెల్లింపుపై కూడా పన్ను మినహాయింపులను పొందవచ్చు. సెక్షన్ 80 ఈఈ ద్వారా మొదటిసారి ఇల్లు కొనుగోలు చేసేవారికి గృహ రుణ వడ్డీపై రూ. 50,000 అదనపు మినహాయింపు పొందవచ్చు. 80 ఈఈఏ ద్వారా సరసమైన గృహ రుణాలకు రూ. 1.5 లక్షల అదనపు మినహాయింపు పొందవచ్చు.

**సెక్షన్ 80జీ**


ధార్మిక సంస్థలకు ఇచ్చే విరాళాలపై ఆదాయపు పన్ను మినహాయింపు పొందవచ్చు. అర్హత కలిగిన దాతృత్వ సంస్థలు, సహాయ నిధులకు ఇచ్చే విరాళాలు తగ్గింపులకు అర్హత పొందుతాయి. కొన్ని విరాళాలు 100 శాతం తగ్గింపునకు అర్హత ఉంటే 50 శాతం మినహాయింపుకు అనుమతిస్తాయి.

**సెక్షన్ 80 జీజీ**

మీ హెచ్‌ఆర్‌ఏ జీతంలో భాగం కాకపోతే చెల్లించిన అద్దెపై మినహాయింపు వస్తుంది. సంవత్సరానికి రూ. 60,000 లేదా మొత్తం ఆదాయంలో 25శాతం గరిష్టంగా మినహాయింపు పొందవచ్చు.

## మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### -విగ్రహావిష్కరణలో పాల్గొన్న తాళ్లపల్లి



**సుల్తానాబాద్, మార్చి 16 (నినాదం న్యూస్):** మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా బీసీసంక్షేమ సం ఘం అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్వామివా రిని కోరారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామంలో జరిగిన శ్రీ కేతకీ దేవి సహిత మల్లి కార్జున స్వామి,మహాగణపతి, ఆంజనేయ, నవగ్రహ, జమదగ్ని సహిత రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోల్గురి అంజయ్య గౌడ్ లుతో కలిసి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మా ట్లాడుతూ,సకల దేవతల అనుగ్రహంతో ప్రజలం తా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కో రానని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఉపసర్పంచ్ ఆవుల వెంకటేష్, బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నల్లంగి సదయ్య,ఆవుల మల్లేష్, అట్ల లచ్చయ్య, ఆలయ కమిటీ ,తీర్థ ప్రసాదాలు అం దించి ఘనంగా సన్మానించారు.

## వాసవీ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### -ఘనంగా పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, మార్చి 16 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ వాసవీ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యం లో పొట్టి శ్రీరాములు 123 వ జయంతి ని పురస్క రించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీ ట్స్ పంపిణి చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి స్మారకార్థం సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని పల్లా మహేందర్ సుమ సూపర్ మార్కెట్ వద్ద చలివేంద్రము ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగాప్రజల దాహార్తి తీర్చేం దుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిస్టిక్ఇంచార్జ్ అల్లంకి లింగ మూర్తి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీలు యాంసాని రమా దేవి, బాదం వాణి, జోన్ చైర్ పర్సన్ కాసం సత్య నారాయణ ,క్లబ్ ప్రెసిడెంట్ పల్లా సౌమ్య, సెక్రటరీ పల్లా అలేఖ్య, డైరెక్టర్ చకిలం వాణి క్లబ్ సభ్యులు సుమ యామిని తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**మంథని మార్చి 16 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని రాజనర్సు తల్లి లక్ష్మి మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పరామర్శించారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ముత్తారం పి ఏ సిసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్న కొమురయ్య, కోటగిరి శ్రీనివాస్, మహ్మద్ హుస్సేన్, చీరాల వెంకటయ్య ,గౌరిశెట్టి సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దగ్ధం



**మంథని టౌన్ మార్చు 16 (నినాదంన్యూస్ ) :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూబీఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల, అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తించడం సమంజసం కాదన్నారు.అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట కలిపారన్నారని,దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, పోలు శివ, కుడుదుల వెంకన్న, రాజయ్య, సత్యం, పార్వతి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ పున:ప్రారంభం

### -ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 16, నినాదం న్యూస్.:** ఆర్జీ-2 ఏరియా నిమ్ లో కొంత కాలంగా మరమత్తుల నిమిత్తం మూసి ఉన్న స్విమ్మిం గ్ పూల్ ను ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంక టయ్య పుణ:ప్రారం భించారు. మరమ త్తులు పూర్తి చేసి, కోతులు రాకుండా మెష్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్విమ్మింగ్ పూల్ ను నిమ్ లో శిక్షణ కు వచ్చే అధికారులు, కాలనీలోని అధికారులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకొనే ఏర్పాటు చేయడమైనదని, వేసవి కాలంలో పిల్లలకు, పెద్ద వారికి స్విమ్మింగ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, సంస్థకు ఉత్పత్తే కాకుండా సంక్షేమము కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు అన్నారు. ఈ స్విమ్మింగ్ పూల్ ను అందరూ వినియోగించుకోవాలని వారు అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య స్వయంగా స్విమ్మింగ్ చేసి అధికారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వకీల్ పల్లి ఏజెంట్ ఎన్.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఏజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, నిమ్ ఇంచార్జ్ ఎస్డీఎం హుస్సైనీ, డిజిఎం సివిల్ ధనుంజయ, ఓసిపి3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, రక్షణ అధికారి సంతోష్ కుమార్, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ బేస్ వర్క్ షాప్ జనార్ధన్, సివిల్ ఇఇ లు వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, సర్వే అధికారి ఫణిద్రా మరియు జెఇ సివిల్ రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## కోటపల్లి పోలీసుల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**చెన్నూర్ మార్చి 16 ( నినాదం న్యూస్ ):** చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్ ఎస్ హెచ్ ఓ కోటపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మంచిర్యాల పవన్ ఆప్టికల్స్ సహాయంతో కొల్లూరు మరియు రాంపూర్ గ్రామంలో ఆదివారం కంటి పరీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పరీక్షల లో సుమారు 32 మంది కంటితో బాధపడుతున్న వారిని గుర్తించి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలతో సహా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. యువత అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# హెల్త్ క్యాంపులద్వారా వైద్య సేవలు అందించడం అభినందనీయం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
- అల్లిపూర్లో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**సుల్తానాబాద్, మార్చి 16 (నినాదం న్యూస్):** హెల్త్ క్యాంపుల ద్వారా ప్రజలకు వైద్యసేవలు అం దించడం అభినందనీయంఅని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు.ఆది వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని జె.ఎ స్.ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో సు మన్ గ్యాస్ట్రోలివర్ అండ్ కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కరీం నగర్ వైద్య బృందం డాక్టర్ లు రా జేందర్ రెడ్డి ,దివ్య రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసి న ఉచిత మెగా వైద్య శిబిరన్ని స్థానిక నాయకుల తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మా ట్లాడుతూ,గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిం చాలనే సంకల్పం తో ఉచిత మెగా వైద్య శిభిరం ఏ ర్పాటు చేసి ప్రజల వివిధ రకాల వ్యాధులను గు ర్తించి ఉచితంగా చికిత్సలు నిర్వహించడంతో పా టు మందులు అందించడం గొప్ప సంకల్పం అన్నా రు.రానున్న రోజుల్లో మరిన్ని సేవలను ప్రజలకు అందించే విధంగా అన్ని రకాల వైద్యులను తీసు కొని వచ్చి త్వరలోనే సుల్తానాబాద్ లో ఐల రమే ష్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ... సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామంలో యేదలాకేతకీ దేవి సమేత, మల్లిఖార్జున స్వామి స హిత మహా గణపతి,శివలింగ,నందీశ్వర, నాగ ఆంజనేయ నవగ్రహంధ్వజస్థం, శ్రీకృష్ణ, జమదగ్ని స హిత రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మ హోత్సవ కార్యక్రమం లో పాల్గొని ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, జెఎస్ఆర్ ఆస్పత్రి వర్గాలు మహేం దర్ రెడ్డి, రమణా రెడ్డి,కుమార్, వేని శెట్టి రాము, రమాకాంత్,మేరీ, స్వప్న, మానస కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు దహనం



**మంథని మార్చి 16 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలం ప్రధాన చౌరస్తాలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు . ఈ సందర్భంగా ముత్తారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా పవిత్ర దేవాలయంగా భావించి రాష్ట్ర ప్రజల కోసం వారి అవసరాల కోసం చట్టాలు తయారు చేసే పవిత్రమైన దేవాలయంగా నిండు శాసనసభలో సభ అధిపతినీ అగౌరపరిచే విధంగా మాట్లాడినటువంటి వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను, కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అదే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ దళిత బిడ్డను సభపతిగా చూడటం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అందుకే సభాపతి ని టార్గెట్ చేశారని మొదటి నుండి బిఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని చెప్పారు .దళిత హక్కులను బడుగు బలహీన వర్గాల హక్కులను వారిని కాపాడుకోవడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. నల్లగొండ శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే తన శాసనసభ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం .శ్రీనివాస్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, బొల్లనేని బుచ్చం రావు ,బక్కతట్ల కుమార్, తాటిపాముల శంకర్, అలగం సంపత్, బాలసాని రాజకుమార్ ,చందు, గుడికొండల్ రెడ్డి ,అశోక్ ,ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, సింగరమైన సదయ్య, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ ,ముత్తారం ఎస్సీ సెల్ శేఖర్, పెగడ రాజేంద ,రాకేష్. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- మంథని సిఐ రాజు గౌడ్



**మంథని మార్చి 16( నినాదం న్యూస్):** సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంథని సిఐ రాజు గౌడ్ అన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం లో ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు డయల్ 100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సిసి కెమరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. సాంకేతికత పెరిగిపోతున్న ప్రస్తుత రోజుల్లో సెల్ ఫోన్ వాడకం పెరగడం కారణంగా సైబర్ నేరాలు కూడా అదే దు స్థాయిలో జరుగుతున్నాయని, చాలా మందికి సైబర్ నేరాల పట్ల అవగాహన రాహిత్యంతో రోజుకో కొత్త తరహాలో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ఎప్పటికప్పుడు ప్రజలు అప్డేట్ అవుతూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటేనే సైబర్ నేరాలను నియంత్రించగలమని అన్నారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందేందుకు డయల్ 100కు కాల్ చేయాలని, దీంతో నిమిషాల వ్యవధిలోనే బ్లూకోల్ట్స్ సిబ్బందికి అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటారని తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మత్తు పదార్థాలకు ప్రతీ ల్లో ఒక్కరూ దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణాపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని సూచించారు. నేరాల నియంత్రణకు గ్రామాల్లో సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులున్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం



**మంథని టౌన్ మార్చి 16 (నినాదం న్యూస్):** మంథని డివిజన్ కేంద్రంలోఏర్పాటు చేసిన నూతన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఆదివారం ప్రెస్ క్లబ్ బృందం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. ఈ మేరకు నూతన డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్స వానికి రావాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్స వానికి వస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబుని సెంటినరీ కాలనీలో డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం కలిసి ఆహ్వానించారు. ఈ బృందంలో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్, సహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్, కమిటీ సభ్యులు పొన్నం శ్రీనివాస్, వెల్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గువ్వల రమేష్, మహేందర్,వాసు, తిరుపతి, కుమార్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి

- సిటీ టాలెంట్ హైస్కూల్లో ఘనంగా ది సైన్స్ ఒడిస్సీ-2025



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 16 (నినాదం న్యూస్):** విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని సిటీ టాలెంట్ హైస్కూల్ చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ హైస్కూల్ లో ది సైన్స్ ఒడిస్సీ-2025 ఏ జర్నీ త్రూ సైన్స్ పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ మేథాశక్తిని ప్రదర్శించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహిస్తే వారు తమ ఆలోచనలకు మరింత పదును పెట్టి మరిన్ని అద్భుతాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు విభిన్న ఆలోచనలతో ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. సైన్స్ డైనోసార్, గాలి బాబా, ఆకాశగంగా, పనామా కెనాల్, సోలార్ సిస్టమ్, వాటర్ రాకెట్స్, మాయ చిలుక, సెంటర్ ఆఫ్ గ్రావిటీ వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా చిన్నారుల వివిధ వేషధారణలు, బతుకమ్మలు, బొమ్మల కొలువు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పుష్కర అవార్డు అందుకున్న మల్లేశం



**సుల్తానాబాద్, మార్చి 16(నినాదం న్యూస్):** శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో 20 25 ఉగాదిపుష్కర అవార్డునుయువ సంకల్ప పౌం డేషన్ సభ్యుడు ఎలగందుల మల్లేశం రాజేశ్వరి దంపతులకు అందజేశారు. ఆదివారం ఉమ్మడి క రీంనగర్ జిల్లా కళాభారతి లో లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఓ మగువ నీకు వందనం 2025 ఉగాది సంబరాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ యువ సంకల్ప పౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ ప్రో ద్బలంతో ఎలగందుల మల్లేశం రాజేశ్వరి దంపతు లకు ఉగాది పుష్కర అవార్డును ముఖ్య అతిథు లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తను చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవా ర్డు దక్కిందని, అవార్డుకు ఎంపిక చేసిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కు మార్, డాక్టర్ శోభారాణి, సంధ్య, కళా అశోక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## కేసిఆర్, కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం



**చెన్నూరు మార్చి16(నినాదం న్యూస్):** చెన్నూర్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం కెసిఆర్, కేటీఆర్, మరియు జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పీకర్ పట్ల ఏకవచనంతో మాట్లాడుతూ సభ మర్యాదలను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సభా మర్యాదలు కాపాడుతూ సభను సజావుగా సాగేలా బీఆర్ఎస్ నాయకులు నడుచుకోవాలని హితవు పలికారు.అసెంబ్లీ సమావేశాల్లో తాము చేసిన తప్పులు ఎక్కడ బయట పడతాయో అని కావాలనే బీఆర్ఎస్ నాయకులు సమావేశాల్లో రచ్చ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వాఖ్యలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.

## జగదీష్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 16(నినాదం న్యూస్):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై టిఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని డిసిసి అధ్యక్షురాలు సురేఖ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగదీష్ రెడ్డి స్పీకర్ స్థానాన్ని అవహేళన చేస్తూ మాట్లాడారని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుర్మిళ్ళ వేణు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమిష్టి కృషితోనే బీజేపీ విజయం



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 16(నినాదం న్యూస్)** పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించడంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటేశ్వర్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తల కష్టం వల్లనే ఈరోజు ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీజేపీ శ్రేణులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేసి గెలుపు కోసం ఇప్పటి నుండే కార్యకర్తలు కష్ట పడి కృషి చేయాలని అన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, అమరాజుల శ్రీదేవి, ముల్కాల్ల మల్లారెడ్డి, కొయ్యల ఎమాజీ, అరుముల్ల పోషం, పెద్దపల్లి పురుషోత్తం మరియు తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 16(నినాదం న్యూస్) :** అంతర్గం లోని గోదావరి లో ఆదివారం గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమైంది. అట్టి వ్యక్తి సుమారు 35 నుండి 40 సంవత్సరాల లోపు వుంటాడని అని అంతర్గం ఎస్సై తెలిపారు. అట్టి వ్యక్తి మంచిర్యాల లేదా నస్పూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా అనుమనిస్తున్నమని అతని గురించి ఆచూకీ తెలిస్తే క సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

NINADAM CINEMA

## హాస్పిటల్ బెడ్‌పై సెలైన్ బాటిల్‌తో సమంత..



అగ్రకథానాయిక సమంత పోస్ట్ చేసిన తాజా ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. పలు చిత్రాల్లో నటిస్తూనే.. నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన సామ్ ట్రలాలా పేరుతో ప్రొడక్షన్ హౌజ్‌ను ప్రారంభించింది. ఈ బ్యానర్‌పై తెరకెక్కించిన తొలి చిత్రం 'శుభం'చిత్రీకరణ పూర్తి చేసుకుంది. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో సామ్ హాస్పిటల్ బెడ్‌పై సెలైన్ ఎక్కించుకుంటున్న ఫోటో కూడా ఉంది. ఈ ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు సమంతకు ఏమైంది అంటూ ఆందోళన చెందుతున్నారు.



## భారీ ధరకు అమ్ముడుపోయిన నాని

అగ్ర కథానాయకుడు నాని సినిమా సినిమాకి తన మార్కెట్‌ను పెంచుకుంటూ పోతున్నాడు. హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో హిట్లు అందుకున్న నాని రీసెంట్‌గా కోర్ట్ సినిమాతో మరో హిట్‌ని ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ఓటీటీ రైట్స్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. సినిమా సినిమాకు నాని డిమాండ్ పెరుగుతుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ హిట్టవ్వడం, ఇప్పుడు ఓటీటీ డీల్ చూస్తుంటే నాని పట్టిందల్లా బంగారమవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు.




## 'పుష్ప 3 వచ్చేది అప్పుడే

### - క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది. పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.

## నటుడు విశ్వక్సేన్ ఇంట్లో భారీ చోరీ



టాలీవుడ్ హీరో విశ్వక్సేన్ ఇంట్లో ఆదివారం తెల్లవారు జామున భారీ దొంగతనం జరిగింది. ఫిలింనగర్ రోడ్డు నెంబర్ 8లోని విశ్వక్‌సేన్ నివాసంలో ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆయన తండ్రి కరాటే రాజు ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విశ్వక్ కుటుంబమంతా ఒకే ఇంట్లో నివాసముంటుండగా.. విశ్వక్సేన్ సోదరి వన్మయి గది మూడో అంతస్తులో ఉంది. ఆదివారం తెల్లవారుజామున తన గదిలో వస్తువులన్ని చిందరవందరగా పడి ఉండడం గమనించిన వన్మయి.. అనుమానం వచ్చి, అల్మారాలను తనిఖీ చేయగా అందులో ఉన్న బంగారం చోరీకి గురయినట్లు గుర్తించింది. దీంతో వెంటనే ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పగా, ఆయన పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలను సేకరించారు. అలాగే ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చినట్టు కెమెరాల్లో రికార్డు అయింది. ఆ వ్యక్తి గేటు తెరిచి, నేరుగా మూడో అంతస్తుకు చేరుకుని, వెనుక ద్వారం గుండా బెడ్‌రూంలోకి ప్రవేశించినట్టు పోలీసులు గుర్తించారు. అక్కడ అల్మారాలో నుంచి బంగారు ఆభరణాలను దొంగిలించినట్టు తెలుస్తోంది. సీసీటీవీ ఫుటేజీ ప్రకారం, ఆ దొంగ కేవలం 20 నిమిషాల్లోనే చోరీ పూర్తి చేసి, అక్కడి నుంచి పరారైనట్టు పోలీసులు నిర్ధారించారు. చోరీలో రెండు డైమండ్ రింగులు సహా రూ.2.20 లక్షల విలువైన ఆభరణాలు మాయమైనట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# దమ్ముంటే దగ్గరకు రారా..

### - ఏ ప్యాంట్ తడిచిందా.. అంటు చిర్రెత్తిన అనసూయ



తెలుగు భాషలో నాకు నచ్చని ఒకే ఒక పదం క్షమించడం' అని ఠాగూర్ సినిమాలో చిరంజీవి చెప్పిన డైలాగ్ ఎంతగా పాపులరో తెలిసిందే. ఇప్పుడు హాట్ యాంకర్ అనసూయ కూడా అలాంటి డైలాగే కొడుతుంది. అయితే ఇక్కడ చిన్న చేంజ్ ఉంది. తెలుగు, ఇంగ్లిష్.. హిందీ భాష ఏదైనా అనసూయకు నచ్చని ఏకైక పదం 'ఆంటీ'! ఈ మాట ఇప్పటిది కాదు.. కొన్నేళ్లగా ఇదే మాట చెబుతోంది అనసూయ. ఎవరు పడితే వారు ఆంటీ అంటే ఊరుకునేది లేదు.. అలా పిలవాలంటే నా బంధునివులై ఉండాలి, లేదా చిన్నపిల్లలై ఉండాలని కుండ బద్దలుకొట్టి చెబుతోంది అనసూయ. ఆమె పలు మాధ్యమాల వేదికగా ఎన్ని సార్లు మొత్తుకున్నా యువత, నెటిజన్లు అంటీ అనే ఆమెను పిలుస్తుంటారు. సందర్భం కుదిరినప్పుడల్లా ప్రేమగా ఆంటీ అని పిలుస్తూ ఏడిపిస్తుంటారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన సెలబ్రిటీ హోలీ సెలబ్రేషన్స్‌లో పాల్గొంది అనసూయ. అక్కడ ఓ ఆకతాయి ఆంటీ అని గట్టిగా పిలిచాడు. అది కాస్త అనసూయ చెవిన పడింది. అంతే మండిపోయింది. అనసూయకు చిర్రెత్తిపోయింది. అంతే 'దమ్ముంటే స్టేజ్‌పైకి రా అని సవాల్ విసిరింది. నన్ను రెచ్చగొడితే ఎలా ఉంటుందో నీకు చూపిస్తా అని వార్నింగ్ ఇచ్చింది. ఏంటీ భయంతో ప్యాంటు తడిసిపోతుందా? అయితే వాష్‌రూమ్‌కు వెళ్లు అన్నట్లుగా వెనక్కి చూపించి సైగ చేసింది. 'నిన్ను మాత్రం మరచిపోను' అంటూ సదరు ఆకతాయి కౌంటర్ ఇచ్చింది. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. 'అటు అనసూయ తగ్గదు, ఇటు జనాలు మారరు అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ నటిగా క్షణం, రంగస్థలం, మీకు మాత్రమే చెప్తా, పుష్ప, విమానం, రజాకార్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లు చిత్రంలో కొల్లగొట్టి నాదిరో పాటతో సందడి చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ పాట ప్రేక్షకుల్ని అలరించింది.



## బాలీవుడ్ సినిమాలే ముద్దు..



ఊహాలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది హీరోయిన్ రాశీఖన్నా మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. అగ్ర హీరోల సరసన అవకాశం అందుకుని మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక రీసెంట్‌గా ఆరణ్మనై-4 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రాశీఖన్నా.. ఈ సినిమాకు గాను అవార్డు కూడా అందుకుంది. ఇదిలా ఉంటే.. 2022లో వచ్చిన 'పక్కా కమర్షియల్, థాంక్యూ' వంటి చిత్రాల తర్వాత తెలుగులో మరో మూవీ అనౌన్స్ చెయ్యలేదు ఈ అమ్మడు. కానీ, హిందీ అండ్ తమిళంలో మాత్రం వరుస ప్రాజెక్టులు చేస్తుంది. తిరు, సర్దార్, యోధ, ఆరణ్మనై-4, సబర్మతి రిపోర్ట్, అగత్యా వంటి చిత్రాలతో సందడి చేసింది. ప్రజెంట్ తెలుగులో సిద్దు జొన్నలగడ్డ 'తెలుసు కదా'లో నటిస్తుంది. తెలుగులో రెండేళ్ల తర్వాత చేస్తున్న ఏకైక ప్రాజెక్ట్ ఇది. అంతే కాదు మరో తెలుగు మూవీరి సైన్ చేసినట్లు టాక్ కూడా లేదు. హిందీలో మాత్రం 'టైమ్' అనే మూవీలో నటిస్తుంది. హీరో విక్రాంత్ మాస్సేతో, అలాగే రాజ్ అండ్ డీకే హిట్ సిరీస్ ఫర్జీ సీక్వెల్లో కూడా నటించబోతుందని టాక్. ఇలా హిందీలో వరుస ప్రాజెక్టులు చేస్తూ.. తెలుగులో సంవత్సరాల గ్యాప్‌తో మూవీస్ చెయ్యడంతో.. బాలీవుడ్ ముద్దు.. టాలీవుడ్ వద్దు అనుకుంటుందా రాశీ ఖన్నా అంటూ చర్చించు కుంటున్నారు నెటిజన్లు.

## క్యూట్ స్మైల్‌తో కట్టిపడేస్తున్న యంగ్ బ్యూటీ..



'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ శ్రీ లీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తన ఫస్ట్ మూవీతోనే ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది ఈ భామ. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ఇక ఈ అమ్మడు డ్యాన్స్‌కి అయితే ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. రీసెంట్ సుకుమార్ డైరెక్షన్‌లో అల్లు అర్జున్ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన పుష్ప-2 మూవీలో శ్రీలీల 'కిస్సిక్' అనే ఐటెం సాంగ్‌లో చిందులేసింది. ఆ బ్యూటీ డాన్స్‌కి ఫుల్ మార్కులే పడ్డాయి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ.. నితిన్ సరసన 'రాబిన్ హుడ్' రవితేజ 'మాస్ జాతర', విజయ్ దేవరకొండ నటిస్తున్న శివ కార్తికేయన్ 'పరాశక్తి' మూవీతో పాటు బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీ ఖాన్ సరసన ఓ హారర్ కామెడీ థ్రిల్లర్ సినిమాలో నటిస్తోంది. అయితే రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇక ప్రమోషన్లలో భాగంగా రాజమహేంద్రవరంలోని పలు కాలేజీలకు వెళ్లారు ఈ మూవీ టీమ్. అయితే ఈ ప్రమోషన్స్‌కి శ్రీలీల.. బ్లాక్ జర్కిన్ టీషర్ట్ వేసుకుంది. అయితే దానిపై రాబిన్ హుడ్ అనే రాసి ఉండటం విశేషం. అయితే అక్కడ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఈ బ్యూటీ ఫొటోస్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ పిక్స్‌లో శ్రీలీల క్యూట్ స్మైల్‌తో కట్టిపడేస్తుంది. దీంతో ఈ ఫొటోలు కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు క్వీన్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## పండంటి బిడ్డకి జన్మనిచ్చిన మహాతల్లి..

### - నెట్టింట వైరల్ అవుతున్న జాహ్నవి పోస్ట్



యూట్యూబ్‌ని ఎక్కువగా ఫాలో అయ్యే వారికి మహాతల్లి అంటే ఇట్టే తెలిసిపోతుంది. యూట్యూబ్‌లో సందడి చేసే జాహ్నవి దాసెట్టి అనే పేరు కంటే 'మహాతల్లి' అంటేనే ఇట్టే గుర్తుపడుతుంటారు. సోషల్ మీడియా గురించి కనీస అవగాహన ఉన్న ఎవ్వరికైనా ఈ మహాతల్లి చాలా సుపరిచితురాలు. యంగ్ అమ్మాయిలు మహాతల్లిని బాగా ఫాలో అవుతుంటారు. అన్ని రకాల విషయాలను తన వీడియోల్లో ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ఈమె యూట్యూబ్ ఛానల్‌కు దాదాపు 20 లక్షల సబ్‌స్క్రైబర్లు ఉన్నారంటే జాహ్నవి క్రేజ్ ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. మహాతల్లి అలియాస్ జాహ్నవి దాసెట్టి తాజాగా గుడ్ న్యూస్ చెప్పింది. తాను తల్లిగా ప్రమోషన్ పొందినట్టు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఆదివారం (మార్చి 16) ఇన్ స్టా గ్రామ్ పోస్ట్ ద్వారా తనకు ఆడబిడ్డ పుట్టిన విషయాన్ని తెలియజేసింది. దీంతో జాహ్నవికి అభిమానులు, పలువురు సినీ ప్రముఖుల, నెటిన్స్ పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా సుశాంత్ రెడ్డి అనే వ్యక్తిని జాహ్నవి ప్రేమించి పెళ్లి చేసుకుంది.. గతేడాది గర్భం దాల్చినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన ఈ మహాతల్లి ఎప్పటికప్పుడు తన ప్రెగ్నెన్సీ జర్నీని ఫొటోలు, వీడియోల రూపంలో షేర్ చేస్తూనే ఉంది. భర్తతో కలిసి ఫోటోలు దిగుతూ వాటిని సోషల్ మీడియాలో పంచుకుంటూనే ఉంది. తాజాగా తమ వైవాహిక బంధానిక ప్రతీకగా ఒక పండంటి బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించడంతో ఫుల్ ఖుషీ అవుతుంది. జాహ్నవి సొంతూరు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ కాగా, ఆమె నిఫ్ట్‌లో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు చదివింది. కానీ షార్ట్ ఫిల్మ్ తో కెరీర్ ప్రారంభించింది. మొదట్లో షార్ట్ ఫిలిం డైరెక్టర్ హరీశ్ నాగరాజుతో కలిసి కొన్ని లఘు చిత్రాలు చేసింది. ఈ క్రమంలోనే మహాతల్లి- మహానుభావుడు అనే వెబ్‌సిరీస్‌లో నటించింది. ఈ వెబ్ సిరీస్‌తోనే జనాలు ఆమెని మహాతల్లిగా గుర్తుంచుకున్నారు.ఇక ఆ తర్వాత మహా తల్లి పేరుతో తనే సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రారంభి దాంతో ఫుల్ ఎంటర్‌టైన్ చేస్తుంది.

## డిఫరెంట్ లుక్‌లో దర్శనమిచ్చిన రుహానీ శర్మ..



బ్యూటీ రుహాని శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ తమిళ చిత్రం బెంచ్ కార్తీ అనే సినిమా ద్వారా సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత చి. లా. సౌ చిత్రంలో అవకాశం దక్కించుకుని.. అందులో ప్రధాన పాత్రలో నటించింది. విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుందని చెప్పుకోవచ్చు. తర్వాత రుహాని శర్మ ది ఫస్ట్ కేస్, నూటొక్క జిల్లాల అందగాడు వంటి చిత్రాలలో నటించింది . 2019 లో ఆమె కమలతో మలయాళంలో అరంగేట్రం చేసి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. రుహాని పంజాబీ మ్యూజిక్ వీడియోలలో కూడా కనిపించి జనాల్ని అలరించింది. తెలుగు సంకలన చిత్రం మీట్ క్యూట్‌లో అవకాశం కొట్టేసింది. తర్వాత ఆగ్రా అనే మూవీతో హిందీలోకి అడుగుపెట్టింది. వీటితో పాటు ఈమె డర్టీ హరి, మె – అధ్యాయం 1, సైంధవ్, ఆపరేషన్ వాలెంటైన్, శ్రీరంగ నీతులు, నన్ను ప్రేమించు, బ్లాక్‌అవుట్ వంటి చిత్రాల్లో నటించి తనదైన సత్తా చాటింది. టాలీవుడ్‌లో ఆడదాపాడదా సినిమాల్లో నటిస్తున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో తరచూ స్టన్నింగ్ ఫొటో షూట్లు చేస్తూ అభిమానుల్ని ఫిదా చేస్తుంటుంది. సినిమాలు హిట్ అయినా కాకపోయినా నెట్టింట అందాల వర్షం కురిపిస్తుంటుంది ఈ వయ్యారి భామ. రెగ్యులర్‌గా క్రేజీ ఫొటోలకు ఫోజులిస్తుంటుంది. తన అందచందాలతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుందనడంలో అతిశయోక్తిలేదు. ఒక్కోసారి సంప్రదాయ దుస్తుల్లో దర్శనమివ్వగా.. ఒక్కోసారి హీట్ పుట్టించే దుస్తుల్లో కనిపిస్తుంటుంది. అయితే తాజా రుహాని శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో తను డిఫరెంట్ లుక్‌లో దర్శనమిచ్చింది. ఈ పిక్స్ కు 'మోనోక్రోమ్ మ్యాజిక్' అంటూ ఓ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741